# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 279 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | మంగళవారం | నవంబర్ | 19-11-2024 | వెల : .రూ. 5.00




## సీఎంని చంపిన వ్యక్తికి క్షమాభిక్ష ప్రసాదిస్తారా?

- బల్వంత్‌సింగ్ రాజోనా క్షమాభిక్షపై 2 వారాల్లో చెప్పండి
- రాష్ట్రపతిని కోరిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ,
బల్వంత్‌సింగ్ రాజోనా క్షమాభిక్ష పిటిషన్‌ను రాష్ట్రపతి ముందు సమర్పించాలని రాష్ట్రపతి కార్యదర్శి సుప్రీంకోర్టు ఆదేశించింది. రెండు వారాల్లో క్షమాభిక్ష పిటిషన్‌ను పరిశీలించాలని రాష్ట్రపతిని సుప్రీంకోర్టు కోరింది. అప్పటి పంజాబ్ ముఖ్యమంత్రి బియాంత్ సింగ్ హత్య కేసులో రాజోనాకు మరణశిక్ష విధించబడింది. దీంతో నిందితుడు రాష్ట్రపతికి క్షమాభిక్ష పిటిషన్‌ను దాఖలు చేశాడు. క్షమాభిక్ష పిటిషన్‌ను పరిష్కరించడంలో జాప్యం కారణంగా.. శిక్షను తగ్గించి, విడుదల చేయాలని విజ్ఞప్తి చేస్తూ రాజోనా సుప్రీంకోర్టులో దరఖాస్తు చేశారు. నిర్ణీత గడువులోగా క్షమాభిక్ష పిటిషన్‌ను పరిశీలించకపోతే

-మిగతా 2 లో



## నేడు వరంగల్‌లో విజయోత్సవ సభ

- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు
- ఇదో మైలురాయి కానుందన్న మంత్రులు

వరంగల్,
వరంగల్‌లో రాష్ట్ర ప్రభుత్వ ఏడాది పాలన విజయోత్సవ సభకు భారీఏర్పాట్లు చేశారు. సిఎం రేవంత్ రెడ్డి పాల్గొనే సభకు సంబంధించి మంత్రులు సీతక్క, కొండా సురేఖ, శ్రీధర్ బాబులు దగ్గరుండి పనులు పర్యవేక్షించారు. ఈ సభ కాంగ్రెస్ పాలనలో ఓ మైలురాయి అన్నారు.

-మిగతా 2 లో

# దళిత రైతుల ఇళ్లపై దౌర్జన్యకాండ



- సీఎం బ్రదర్ గిరిజన రైతులపై దాడి చేసినా కేసులుండవా?
- లగచర్లలో అర్ధరాత్రి మహిళలపై పోలీసుల దాడి చేశారు
- గిరిజన రైతులను అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టారు
- తెలంగాణలో ఏం జరుగుతుందో దేశానికి తెలియాలి
- భూములను ప్రభుత్వం బలవంతంగా గుంజుకుంటోంది
- లగచర్ల ఘటన చిన్నదేమీ కాదు..
- ఈ ఘటనపై ప్రధాని, రాహుల్ గాంధీ స్పందించాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్

18, నవంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)న్యూఢిల్లీ,
మణిపూర్, లక్షద్వీప్ కంటే లగచర్ల ఘటన చిన్నదేమీ కాదని.. ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పందించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు డిమాండ్ చేశారు.

-మిగతా 2 లో



## మహారాష్ట్ర, జార్ఖండ్‌లో మగిసిన ప్రచార హోరు

- జోరుగా ప్రచారం నిర్వహించిన కూటమి నేతలు
- దుమారం రేపిన పత్రికా ప్రకటనలు

18, నవంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)న్యూఢిల్లీ,
మహారాష్ట్ర, జార్ఖండ్‌లో ప్రచార హోరు ముగిసింది. గత కొద్దిరోజులుగా నాయకులు ప్రచారాన్ని హోరెత్తించారు. రాత్రి, పగలు తేడా లేకుండా అభ్యర్థులంతా

-మిగతా 2 లో




## కాంగ్రెస్‌లో అంతర్గత స్వేచ్ఛ ఎక్కువే

- జనవరిలో పదవుల పందెం
- స్థానిక ఎన్నికల్లో సత్తాచాటాలి
- కార్యకర్తలకు పీసీసీ చీఫ్ మహేశ్ సూచన

18, నవంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)సంగారెడ్డి,
కాంగ్రెస్ పార్టీలో ఉన్న స్వేచ్ఛ ఏ పార్టీలో లేదని పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. సీఎం రేవంత్ ని వ్యతిరేకించిన అది పార్టీ కోసమే కానీ వ్యక్తిగతం కాదన్నారు.

-మిగతా 2 లో





# ఏడాదిలోపే 50 వేల ఉద్యోగాలిచ్చాం

- 50 రోజుల్లో రుణ మాఫీ చేశాం
- రైతుల రుణ ఖాతాల్లో రూ.18 వేల కోట్లు వెసం
- ప్రధానికి చెప్పుకోవడానికి ఒక సక్సెస్ స్టోరీ లేదు
- పదకొండేళ్లలో మహారాష్ట్రకు ఒక్క విజయగాథ లేదు
- ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రధాని అన్నారు
- 2002కు ముందే దేశంలోని ప్రతి పేదవానికి ఇల్లు అన్నారు
- రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్న హామీ ఎక్కడ?
- రైతులకు వ్యతిరేకంగా మూడు నల్ల చట్టాలు తెచ్చారు
- మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి




పుణే,
తెలంగాణలో యువతకు 50 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని, ఎల్‌బీ నగర్ స్టేడియంలో స్వయంగా నేను

-మిగతా 2 లో

## మూసీ పునరుజ్జీవం వద్దని కేసీఆర్ చెప్పగలరా



18, నవంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)హైదరాబాద్,

మూసీ పునరుజ్జీవంపై భారాస రాద్ధాంతం సృష్టిస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మండిపడ్డారు. మూసీ పునరుజ్జీవం వద్దని మాజీ సీఎం కేసీఆర్ బయటకు వచ్చ చెప్పగలరా అని సవాల్ చేశారు. అలా చెప్తే పనులు ఆపేస్తామని మంత్రి సవాల్ చేశారు. మూసీ మురికి కూపంగా ఉండాలనే వారు కోరుకుంటున్నారని మండిపడ్డారు. సబర్మతి పునరుద్ధరణ కోరుకున్న బిజెపి ఇక్కడ మాత్రం

-మిగతా 2 లో

- అలా చెబితే...వెంటనే పనులు ఆపేస్తాం
- లగచర్ల ఘటనలో అధికారలుపై దాడి దారుణకాండ
- కెటిఆర్ అనుచరులే పక్కా ప్లాన్ చేశారు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-3 పరీక్షలు




హైదరాబాద్,
టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రూప్-3 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. మూడు పేపర్లకు కలిపి మొత్తంగా 50 శాతం మందే హాజరయ్యారు. పేపర్1 పరీక్షకు 51.1 శాతం, పేపర్ 2 పరీక్షకు 50.7శాతం హాజరు కాగా, సోమవారం నిర్వహించిన పేపర్ 3కి 50.24 శాతం మంది

-మిగతా 2 లో

# ఏడాదిలోపే 50వేల ఉద్యోగాలిచ్చాం

(మొదటి తరువాయి)

నియామక పత్రాలు అందించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా పుణేలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పదకొండేళ్ల పాలన తర్వాత కూడా ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వానికి చెప్పుకోవడానికి ఒక సక్సెస్ స్టోరీ లేదన్నారు. ఈ పదకొండేళ్లలో కేంద్ర ప్రభుత్వానికి, ఇక్కడ మహారాష్ట్రలోని మహాయుతి ప్రభుత్వానికి చెప్పుకోవడానికి ఒక్క విజయగాథ లేదని తెలిపారు. ప్రతిసారి బాంబు పేలుళ్లు.. ఇతర కొత్త కొత్త అంశాలను ప్రధానమంత్రి మోదీ.. బీజేపీ ఎన్నికల ముందుకు తెరపైకి తెస్తున్నాయి.. చెప్పుకోవడానికి ఏం లేకనే వాటిపై ఆధారపడుతున్నారని తెలిపారు. 2014 ఎన్నికలకు ముందు రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని, ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, 2002కు ముందే దేశంలోని ప్రతి పేదవానికి ఇల్లు నిర్మిస్తామని నరేంద్ర మోడీ హామీ ఇచ్చారన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేయకపోగా వారికి వ్యతిరేకంగా మూడు నల్ల చట్టాలు తెచ్చారని తెలిపారు. 16 నెలల పాటు రైతులు ధర్నాలు, ఆందోళనలు చేశారన్నారు. ఆ సమయంలో 700 మందికిపైగా రైతులు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. దేశంలోనే అత్యధికంగా మహారాష్ట్రలోనే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు%ొ% ఈ విషయంపై ప్రధానమంత్రి మాట్లాడరు..? అని ప్రశ్నించారు. నేను ఎంపీగా ఉన్నప్పుడు 2 కోట్ల ఉద్యోగాలపై లోక్‌సభలో ప్రశ్నించా అన్నారు. కేవలం 7.50 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని సమాధానం ఇచ్చారు%ొ% అంటే పదకొండేళ్ల పాలనలో ఒక్క శాతం ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. రైతులు, పేదలు, ఉద్యోగాల విషయంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇచ్చిన హామీలంటిన్నిలో విఫలమైన నరేంద్ర మోదీ తెలంగాణ, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్ ల్లో కాంగ్రెస్ ప్రభుత్వ హామీలపై ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి హోదాలో తాను సవాల్ విసురుతున్నా అన్నారు. కేంద్ర మంత్రి లేదా కేంద్ర ఉన్నతాధికారి ఆధ్వర్యంలో ఒక కమిటీ వేసి తెలంగాణకు పంపాలని తెలిపారు. వాళ్లకు వివరాలు ఇస్తాం.. అవసరమైతే వారి విమాన ఖర్చులు మేమే భరిస్తామన్నారు. మేము 50 రోజుల్లో రైతుల రుణ ఖాతాల్లో రూ.18 వేల కోట్లు వేసి రుణ మాఫీ చేశాం%ొ% ప్రతి రైతు ఖాతా వివరాలు అందిస్తామన్నారు. తెలంగాణలో యువతకు 50 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం. ఎల్‌బీ నగర్ స్టేడియంలో స్వయంగా నేను నియామక పత్రాలు అందించా అన్నారు. తెలంగాణలో మహిళలు ఎక్కడి నుంచైనా ఎక్కడి వరకైనా ఉచితంగా ప్రయణించే అవకాశం కల్పించాలన్నారు. ఇప్పటికే కోట్లాది మంది మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్నారని తెలిపారు. 2004లో సోనియా గాంధీ సూచన మేరకు దీపం పథకం కింద రూ.400 కే గ్యాస్ సిలిండర్..స్టవ్ కేంద్ర ప్రభుత్వం అందజేసిందన్నారు. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత రూ.400 గ్యాస్ సిలిండర్‌ను రూ.1200కు పెంచారన్నారు. సిలిండర్ ధర పెంపు ద్వారా పేద మహిళలు రూపాయి రూపాయి వంటింట్లో దాచుకున్న డబ్బును మోడీ చోరీ చేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో పేద మహిళలకు రూ.500కే సిలిండర్ ఇస్తున్నాం%ొ% 50 లక్షల కుటుంబాలు రూ.500కే సిలిండర్ ఇస్తున్నాం.. కావాలంటే ఆ వివరాలు అందిస్తామన్నారు.రైతులకు 24 గంటలు ఉచిత కరెంట్ సరఫరా చేస్తున్నాం.. పట్టణాలు, పల్లెల్లో పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ ఇస్తున్నామన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏ రాష్ట్రంలోనూ రానంత ధాన్యం దిగుబడి తెలంగాణలో ఈ సారి వచ్చిందన్నారు. మొత్తం 1.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండింది.. ఎమ్మెస్పీకి అదనంగా రైతులకు ప్రతి క్వింటాకు మా ప్రభుత్వం రూ.500 బోనస్ ఇస్తోందన్నారు. పేదలకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం అందించేందుకు గానూ సోనియా గాంధీ నేతృత్వంలో దేశంలోనే మొదటి సారిగా రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. ఇప్పుడు దానిని తెలంగాణలో మేం రూ.10 లక్షలకు పెంచాం%ొ%పేదల వైద్యానికి ఇప్పటి వరకు రూ.50 వేల కోట్లు తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. మా గ్యారంటీలు కచ్చితమైన గ్యారంటీలు.. మోదీ గ్యారంటీలు కాదు.. భారతీయ జుటా పార్టీ గ్యారంటీలు కాదన్నారు. తెలంగాణ ఇస్తానని సోనియా హామీ ఇచ్చారు.. ఆంధ్రప్రదేశ్‌లో పార్టీ దెబ్బతింటదని తెలిసినా ఇచ్చారన్నారు. ఈ రోజుతో ఎన్నికల ప్రచారం ముగుస్తున్నందున మోడీ.. బీజేపీ నాయకులు రేపు హైదరాబాద్ వస్తే సచివాలయంలో కూర్చోబెట్టి నేను చెప్పిన ప్రతి అంశం వివరాలు అందజేస్తా%ొ%అందులో ఏమైనా తప్పు ఉంటే క్షమాపణలు చెబుతా అన్నారు. మోడీకి%ొ% పదకొండేళ్ల కాలంలో దేశంలోనూ, మహారాష్ట్రలోనూ విజయగాథలు (సక్సెస్ స్టోరీలు) ఏం లేవన్నారు. ముంబయి దేశానికి ఆర్థిక రాజధాని%ొ% మహారాష్ట్రలో రాజకీయంగా దేశంలో రెండో పెద్ద రాష్ట్రం..అటువంటి రాష్ట్రాన్ని మోదీ కోవర్ట్ ఆపరేషన్లు.. విద్రోహుల అడ్డాగా మార్చారన్నారు. చిన్న కార్యకర్త శిందేను బాలాసాహెబ్ మంత్రి వరకు తీసుకువస్తే ఆయనను ఉద్ధవ్ ఠాక్రేకు వ్యతిరేకంగా మోదీకి గులాంగా మారారని తెలిపారు. శరద్ పవార్ సొంత బిడ్డను కాదని సోదరుని కుమారుడు అజిత్ పవార్‌ను మంత్రి పదవులు ఇస్తే ఆయనను మోడీకి గులాంగా మారారని మండిపడ్డారు. అశోక్ చవాన్‌ను కాంగ్రెస్ ముఖ్యమంత్రి చేస్తే ఆయన మోదీకి గులాంగా మారారని కీలక వ్యాఖ్యలు చేశారు. ముంబయిలోని ధారావిని కబ్జా చేసేందుకు విద్రోహులైన శిందే, అజిత్ పవార్, అశోక్ చవాన్‌ను వినియోగించుకుంటున్నారని తెలిపారు.

# దళిత రైతుల ఇళ్లపై దౌర్జన్యకాండ

(మొదటి తరువాయి)

లగచర్ల బాధితులతో కలిసి ఆయన జాతీయ మానవహక్కుల సంఘాన్ని కలిశారు. అనంతరం బాధితులతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణలో ఏం జరుగుతుందో దేశానికి తెలియాలని.. పేద గిరిజనుల భూములను రేవంత్ సర్కార్ బలవంతంగా గుంజుకుంటోందని కేటీఆర్ ఆరోపించారు. అర్ధరాత్రి పోలీసులు, ప్రైవేటు వ్యక్తులతో కలిసి దళిత రైతుల ఇళ్లపై దౌర్జన్యకాండ జరుగుతుందని.. సీఎం బ్రదర్ గిరిజన రైతులపై దాడి చేసినా కేసులుండవని విమర్శించారు. ప్రజాప్రతినిధి కాకున్నా సీఎం సోదరుడికి కలెక్టర్ స్వాగతం పలుకుతున్నారన్నారు. రాజ్యాంగ రక్షకులమంటున్న రాహుల్ సీఎం నియోజకవర్గంలో దమనకాండ స్పందించాలన్నారు. లగచర్లలో అర్ధరాత్రి మహిళలపై పోలీసుల దాడి చేశారని.. గిరిజన రైతులపై అక్రమంగా అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టారన్నారు.లగచర్ల ఘటనపై ప్రధాని మోదీ, రాహుల్, ఖర్గే ఎందుకు స్పందించరు? అంటూ ప్రశ్నించారు. మణిపూర్, లక్షద్వీప్ కంటే లగచర్ల ఘటన చిన్నదేమీ కాదని.. సీఎం సోదరుడి కంపెనీ కోసమే ఇంతమంది గిరిజనులు బాధపెడుతున్నరని ఆరోపించారు. తెలంగాణలో ఏం జరుగుతుందో తెలియనట్లు బీజేపీ నాటకాలు ఆడుతుందని.. సీఎం నియోజకవర్గంలో జరుగుతున్న దమనకాండపై స్పందించాలని డిమాండ్ చేశారు. పేద గిరిజనుల బాధ రాహుల్‌గాంధీకి కనిపిస్తలేదా?.. లగచర్లపై అర్ధరాత్రి దమనకొండ బీజేపీకి కనబడడం లేదా? అంటూ నిలదీశారు. కొడంగల్‌లో 3వేల ఎకరాల్లో ఫార్మా విలేజీ కోసం సీఎం నిర్ణయించారని.. రైతులకు నోటీసులు ఇచ్చి.. వాటిని తిరస్కరించిన వారిని బెదిరిస్తున్నారన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారం గడువు ముగిసింది.. రాహుల్ ఇప్పటికైనా స్పందించాలని.. రైతులతో చర్చలు జరిపేందుకు ఎవరూ ముందుకురావడం లేదన్నారు. ఫార్మా సిటీ కోసం మా హయాంలో 14వేల ఎకరాల భూమిని సేకరిస్తున్నారని.. తమ హయాంలో ఆ రైతులందరినీ ఒప్పించి భూములను సేకరించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎత్తి చూపితే అక్రమ అరెస్టులు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసిందని.. మా బీఆర్ఎస్ నేతలందరూ జాతీయ మానవహక్కుల, మహిళా హక్కుల కమిషన్‌ను కలిశారన్నారు. ఎస్టీ హక్కుల కమిషన్ సైతం కలిసి లగచర్ల దమనకాండ వివరించారన్నారు. సీఎం నియోజకవర్గంలో తొమ్మిది నెలలుగా గొడవలు జరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. ఎకరానికి రూ.60-రూ.70లక్షల విలువైన భూమికి రూ.10లక్షలు ఇస్తామంటున్నారని.. లగచర్ల అర్ధరాత్రి మహిళలనీ చూడకుండా దాడులు చేశారన్నారన్నారు. గిరిజన రైతులను అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టారని.. మణిపూర్ గురించి మాట్లాడే రాహుల్ గాంధీ కొడంగల్ దమనకాండపై ఎందుకు మాట్లాడరు ? మండిపడ్డారు. రాహుల్ గాంధీ, ప్రధాని నరేంద్ర మోదీ సైతం స్పందించాలని డిమాండ్ చేశారు. రాజ్యసభలో ఈ విషయం లేవనెత్తుతాం.. పార్లమెంట్‌లోనూ ఈ విషయం మాట్లాడాలని కోరుతామన్నారు.

## మహారాష్ట్ర, జార్ఖండ్‌లో మగిసిన ప్రచార హోరు

(మొదటి తరువాయి)

ఓటర్లను దర్శనం చేసుకున్నారు. ఇక ప్రధాని మోడీ దగ్గర నుంచి కేంద్రమంత్రులు వరకు ప్రచారం నిర్వహించారు. అలాగే రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ, ఇండియా కూటమిలోని ముఖ్యనాయకులంతా ప్రచారం చేపట్టారు. ఇండియా కూటమి-ఎన్డీఏ కూటమి నేతలంతా పోటాపోటీగా ప్రచారాలు నిర్వహించారు. మాటల తూటాలు పేల్చుకున్నారు. సోమవారంతో ప్రచారం ముగిసింది. ఇక పోలింగ్ మిగిలి ఉంది. ఇక చివరి రోజు పేపర్లలో వచ్చిన ప్రకటనలు కాకరేపాయి. కర్ణాటక ప్రభుత్వ పథకాలపై ఎన్డీఏ కూటమి ప్రకటనలు ఇచ్చింది. ఈ ప్రకటనలు చివరి రోజు తీవ్ర దుమారమే రేపాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతోన్న గ్యారంటీ పథకాలను మహారాష్ట్ర ప్రభుత్వం తప్పుడు ప్రకటనలు జారీ చేసిందని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆరోపించారు. ఓట్ల కోసం ఆ రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు మహాయుతి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ధ్వంజమెత్తారు. మహాయుతి ప్రభుత్వంపై చట్టపరమైన చర్యలను పరిశీలిస్తున్నామని చెప్పారు. నవంబర్ 20న మహారాష్ట్ర, జార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే జార్ఖండ్‌లో నవంబర్ 13న తొలి విడత పోలింగ్ ముగిసింది. చివరి విడత బుధవారం జరగనుంది. మొత్తం 81 అసెంబ్లీ స్థానాలు ఉండగా.. ఫస్ట్ ఫేజ్‌లో 43 నియోజకవర్గాల్లో ఓటింగ్ జరిగింది. మిగతా స్థానాలకు బుధవారం జరగనుంది. ఇక మహారాష్ట్రలో ఒకే విడతలో నవంబర్ 20న పోలింగ్ జరగనుంది. ఎన్నికల ఫలితాలు మాత్రం నవంబర్ 23న విడుదల కానున్నాయి. రెండు రాష్ట్రాల్లో ఇండియా కూటమి-ఎన్డీఏ కూటమి పోటాపోటీగా తలపడ్డాయి. ఈసారి ప్రజలు ఎవరికి పట్టంకడతారో చూడాలి. మహారాష్ట్రలో హోరాహోరీగా సాగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచారం.. చివరి రోజు మరింత వేడెక్కింది. ప్రత్యర్థుల వైఫల్యాలు ఇవేనంటూ అధికార, విపక్షాలు వార్తాపత్రికల్లో ఇచ్చిన ప్రకటనల రూపంలో వార్ కొనసాగింది. ఇదే సమయంలో కర్ణాటక పథకాలపై మహారాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రకటనలను సిద్ధరామయ్య ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది

## మూసీ పునరుజ్జీవం వద్దని కేసీఆర్ చెప్పగలరా

(మొదటి తరువాయి)

డ్రామాలు ఆడతున్నదన్నారు. వికారాబాద్ జిల్లా లగచర్లలో ఘర్షణకు దిగింది కేటీఆర్ అనుచరులేనని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆరోపించారు. అధికారులపైనే దాడికి తెగబడ్డ గుండాలు బిఆర్ఎస్‌లో ఉన్నారని అన్నారు. ఇంతకన్నా దారుణం మరోటి ఉండబోదన్నారు. గతంలో తాము కూడా ఎన్నో నిరసనలు, ఉద్యమాలు చేశామని, ఏనాడూ పోలీసులు, కలెక్టర్లపై దాడికి పాల్పడలేదన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎవరైనా శాంతియుతంగా ఆందోళన చేస్తే తప్పు లేదన్నారు. అయితే, లగచర్లలో భూములు లేని స్థానికేతరులను తీసుకొచ్చి గొడవ చేయించారని మండిపడ్డారు. నిందితుడు సురేశ్ మాజీ ఎమ్మెల్యేతో 90 సార్లు మాట్లాడారని అన్నారు. రేప్ కేసులో నిందితుడిగా ఉన్న సురేశ్ తన అనుచరుడేనని కేటీఆర్ కూడా గతంలో అంగీకరించినట్లు చెప్పారు. ఆర్ఆర్ఆర్‌కు ఇప్పటికే 90శాతం భూసేకరణ పూర్తి చేశాం. దీనికి సంబంధించి జనవరిలో టెండర్లు పిలుస్తాం. రైతులకు భూ పరిహారం చెల్లించిన తర్వాతే పనులు ప్రారంభిస్తాం. రూ. వేల కోట్లు వచ్చే ఓఆర్ఆర్‌ను కేవలం రూ.7 వేల కోట్లకే అప్పగించారు. గత ప్రభుత్వం ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టును 2016 నుంచి పెండింగ్‌లో పెట్టింది. ఆర్ఆర్ఆర్ భూసేకరణకు ఇచ్చే నిధులపై కేంద్రం స్పష్టత కోరితే ఇవ్వలేదు. గత ప్రభుత్వ వైఖరి వల్ల ఈ ప్రాజెక్టుపై అడుగు ముందుకు పడలేదు.ఓఆర్ఆర్ వల్లే ఆర్ఆర్ఆర్ కూడా హైదరాబాద్, తెలంగాణకు గేమ్‌ఛేంజర్ అవుతుంది. శ్రీశైలం క్షేత్రానికి రూ.7 వేల కోట్లతో ప్రాజెక్టు సాధించనున్నాం. శ్రీశైలానికి రిజర్వ్ ఫారెస్ట్ గుండా 62 కి.మీ మేర సింగిల్ పిల్లర్ ఫ్లైఓవర్ ప్రాజెక్టు సాకారం అవుతుంది. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మూసీ ప్రాంతానికి మాత్రమే పరిమితమయ్యారు, యాదాద్రి జిల్లాలో పర్యటించాలి.

## కాంగ్రెస్‌లో అంతర్గత స్వేచ్ఛ ఎక్కువే

(మొదటి తరువాయి)

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కొంత నారాజ్ ఉన్నారని.. తాము మీకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. మన ప్రభుత్వంలో చేస్తున్న అభివృద్ధి పనులను ప్రతి ఒక్క కార్యకర్త ప్రజలకు వివరించాలని సూచించారు. సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు సమావేశం సందర్భంగా పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. జనవరిలో కొంతమంది పార్టీ నాయకులకు పదవులు ఇస్తామని చెప్పుకొచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మన సత్తా చాటాలని అన్నారు. అధికారంలోకి వచ్చి 11 నెలల్లోనే ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కై కాంగ్రెస్ పార్టీపై కుట్ర పన్నుతున్నా యన్నారు. కార్యకర్త కూడా సీఎంను కలిసే వెసులుబాటు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉందని వ్యాఖ్యానించారు. కార్యకర్తలు నారాజ్ అయితే తాము కుర్చీ దిగాల్సిందేనన్నారు. మరోసారి మనం అధికారంలోకి రావాలి.. ఢిల్లీలో రాహుల్ గాంధీ ప్రధాని కావాలి అని కామెంట్స్ చేశారు. కేసీఆర్ రాష్ట్రాన్ని ఆగం చేస్తే కాంగ్రెస్ పార్టీ రిపేర్లు చేస్తుందన్నారు. బంగారు తెలంగాణ అంటే కేసీఆర్ కుటుంబం మాత్రమే బంగారుమయం అయ్యిందని సెటైర్లు వేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో బీటలు బారుతున్నాయని.. కాంగ్రెస్ పార్టీ కట్టిన ప్రాజెక్టు 70 ఏళ్లయిన చెక్కు చెదరలేదని అన్నారు.

## నేడు వరంగల్‌లో విజయోత్సవ సభ

(మొదటి తరువాయి)

మహిళాశక్తి సదస్సుతో సత్తాచాటుతామని అన్నారు. మహిళలను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తున్నామని మంత్రులు అన్నారు. ఇకపోతే ఓరుగల్లుకు మహర్దశ వచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్ నగర పర్యటనకు ముందే నిధుల వరద పారింది. మామునూరు విమానాశ్రయం పునరుద్ధరణ, భూసేకరణ, విజన్-2041 వరంగల్ నూతన మాస్టర్ ఎ÷-లాన్‌ను ఆమోదిస్తూ ఆదివారం సాయంత్రం జీవో జారీ చేశారు. గత మూడేళ్లుగా నిధులు లేక పెండింగ్‌లో ఉన్న వరంగల్ మహా నగరపాలక సంస్థ పరిపాలన భవన నిర్మాణానికి రూ.32.50 కోట్లు కేటాయించారు. ఐదు అంతస్తులు, ఆధునిక హంగులతో భవన నిర్మాణం చేపడతారు. ఈనెల 19న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్ నగర పర్యటనపై గ్రేటర్ వరంగల్, కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ అప్రమత్తమైంది. హనుమకొండ బాలసముద్రంలో కాళోజీ కళాక్షేత్రం, హనుమకొండ జిల్లా సమీకృత కలెక్టరేటు, ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాల సభాస్థలి, కాజీపేట నుంచి హనుమకొండ వరకు ప్రధాన రహదారులకు మరమ్మతులు, పారిశుద్ధ్య పనులు, దోమల నివారణకు ఫాగింగ్ తదితర పనుల పురోగతిని కమిషనర్ అశ్విని తానాజీ వాకడే పరిశీలించారు. సీఎం పర్యటన ముగిసే వరకు అన్ని విభాగాల వింగ్ అధికారులు, క్షేత్రస్థాయి ఉద్యోగులు నగరంలోనే ఉండాలని, సెలవులు లేవని కమిషనర్ ఆదేశించారు. వరంగల్ త్రినగరాల చుట్టూ ప్రతిపాదించిన ఇన్నర్ రింగురోడ్డు పొడిగింపునకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఖమ్మం జాతీయ రహదారి నాయుడు పంపు కూడలి నుంచి ఖిలావరంగల్ కోట, స్తంభంపెల్లి శివారు మీదుగా నర్సంపేటరోడ్ జానిపీరీల నుంచి గొర్రెకుంట క్రాస్‌రోడ్, కీర్తినగర్ నుంచి ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ వరకు 8 కి.మీ. ఇన్నర్ రింగురోడ్డును పొడిగించారు. 200 అడుగుల రహదారి పనుల అంచనా వ్యయాన్ని రూ.50 కోట్ల నుంచి రూ.80 కోట్లకు పెంచారు. గతంలో సీఎం హామీల పథకం ద్వారా రూ.50 కోట్లు కేటాయించారు. ప్రస్తుత ప్రభుత్వం రూ.30 కోట్లు కేటాయించింది.

## సీఎంని చంపిన వ్యక్తికి క్షమాభిక్ష ప్రసాదిస్తారా?

(మొదటి తరువాయి)

ఉపశమనం కోసం పిటిషనర్ అభ్యర్థనను పరిశీలిస్తామని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది. అనంతరం దీనిపై తదుపరి విచారణను డిసెంబరు 3వ తేదీకి వాయిదా వేసింది.పంజాబ్ సచివాలయం.. ఉదయం 12 గంటలు.. కారులో కూర్చున్న ముఖ్యమంత్రి బియాంత్‌సింగ్.. ఎవరితోనే మాట్లాడుతున్నాడు. సరిగ్గా ఇదే సమయంలో అక్కడికి వచ్చిన ఓ మానవ బాంబు తనను తాను పేల్చుకున్నాడు. ఈ సంఘటనలో సీఎం బియాంత్ సింగ్ అక్కడికక్కడే విగతజీవిగా మారగా.. మొత్తం 16 మంది కూడా చనిపోయారు. ఈ హత్యాకాండకు పాల్పడిన ఇద్దరికి ఉరిశిక్ష, మరో ముగ్గురు నిందితులకు జీవిత ఖైదు శిక్ష తీర్పును కోర్టు ప్రకటించింది. ఈ ఘటన సరిగ్గా ఇదే రోజున 1995 లో జరిగింది. భారతదేశానికి స్వాంతంత్ర్యం వచ్చినప్పటి నుంచి పంజాబ్‌లో అల్లర్లు, ఆందోళనలు సర్వసాధారణంగా మారాయి. ఎప్పుడు ఏదో ఒక చోట హింస జరిగేది. ఆందోళనలకు ఫుల్‌స్టాప్ పెట్టేందుకు కేంద్రం చాలా సార్లు అక్కడ రాష్ట్రపతి పాలన విధించింది. 1987 లో కూడా కేంద్రం రాష్ట్రపతి పాలనకు ఆదేశించింది. నాలుగేండ్ల తర్వాత అక్కడి అసెంబ్లీకి ఎన్నికలు జరుపగా, కాంగ్రెస్ విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రిగా బియాంత్ సింగ్ నియమితులయ్యారు. వేర్పాటువాదంతో హింసకు పాల్పడుతున్న ఖలిస్తానీ తీవ్రవాదుల సమస్య బియాంత్ సింగ్ ముందు పెద్ద సవాల్‌గా నిలిచింది. సచివాలయం వద్ద కారులో కూర్చుండి అధికారులతో మాట్లాడుతుండగా బెల్ట్ బాంబు రూపంలో మృత్యువు ఎదురుగా వచ్చింది. భద్రతా అధికారులు పక్కకు తప్పించేంతలో ఒక్కసారిగా విస్ఫోటనం జరిగి.. బియాంత్‌సింగ్‌తో పాటు ఎందరో ముక్కలుముక్కలుగా మారిపోయారు. ఈ దాడికి ప్రధాన కారకులైన జగతార సింగ్, బల్వంత్ సింగ్ రాజోనాలకు పంజాబ్ కోర్టు ఉరిశిక్ష విధించింది. మరో ముగ్గరికి జీవిత ఖైదు విధించింది. అయితే, తర్వాత జగతార సింగ్ హైకోర్టును ఆశ్రయించగా.. జగతారకు కింది కోర్టు విధించిన శిక్షను జీవిత ఖైదుగా పంజాబ్ హైకోర్టు మారుస్తూ తీర్పునిచ్చింది. కానీ, బల్వంత్ సింగ్ శిక్షను హైకోర్టు సమర్థించింది. కాగా, 2019 లో గురుపూరబ్ సందర్భంగా బల్వంత్‌సింగ్ శిక్షను జీవిత ఖైదుగా కేంద్ర హెూం శాఖ మార్చింది.

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-3 పరీక్షలు

(మొదటి తరువాయి)

హాజరైనట్లు టీజీపీఎస్సీ అధికారులు వెల్లడించారు. అత్యధికంగా నల్లగొండ జిల్లాలో 71.30 శాతం మంది హాజరు కాగా, అత్యల్పంగా వరంగల్ జిల్లాలో 49.93 శాతం మంది హాజరయ్యారు. ఈ గ్రూప్-3 నోటిఫికేషన్ ద్వారా 1363 పోస్టులను భర్తీ చేయనున్నారు.

# గోలి శ్రీనివాస్ రెడ్డి దాతృత్వం



వెల్దండ, నవంబర్ 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

వెల్దండ మండల పరిధిలోని చెరుకూరి గ్రామానికి చెందిన నీలం భాగ్యమ్మ ఇటీవల అనారోగ్యంతో చనిపోయారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, భాగ్యమ్మ కుటుంబాన్ని పరామర్శించిఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. భాగ్యమ్మకు ఇద్దరు పిల్లలు ఉండగా, వారి విద్య ఆరోగ్యపరంగా ఆ కుటుంబాన్ని ఆదుకుంటానని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భీమేగౌడ్, మాజీ ఉపసర్పంచ్ నరసింహ, శ్రీనివాస్, మైసయ్య, లాలయ్య, అలీ, రాజు, రామరాజు, గొడుగు యాదయ్య, రమేష్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి ఉపయోగ పడ్డప్పుడే పేరు నిలుస్తుంది

-షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్"

-"ఆద్య డెంటల్ హాస్పిటల్" యజమాని డాక్టర్ రంజిత, గిరి దంపతులు రూ. 5 లక్షల విరాళం

-కళాశాల భవన నిర్మాణానికి పాటుపడుతున్న ఎమ్మెల్యే శంకర్ ఆశయం గొప్పదని కితాబు



షాద్ నగర్, నవంబర్ 18(నీలగిరి ఎక్స్‌ప్రెస్):

ప్రతి ఒక్కరు తమ సంపాదనలో కొంత సామాజిక సేవ అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించినప్పుడే చరిత్రలో తమ పేరును చిరస్థాయిగా నిలుపుకోగలుగుతామని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్" అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణం కోసం స్థానిక ఎమ్మెల్యే చేపడుతున్న మహా కార్యక్రమానికి దాతలు స్పందిస్తున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణానికి చెందిన వైద్య దంత హాస్పిటల్ యజమాని డాక్టర్ రంజిత గిరి దంపతులు ఐదు లక్షల రూపాయల చెక్కును ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా అందజేశారు. కళాశాల అభ్యున్నతికి తమ వంతు ఆర్థిక సహకారం అందిస్తున్నట్లు డాక్టర్ రంజిత గిరి దంపతులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. సమాజంలో సంపాదనతో మంచి పేరు రాదని తమ సంపాదనలో మంచి పనులు చేయడానికి వినియోగిస్తే కీర్తి ప్రతిష్టలు వస్తాయని దాతల కుటుంబానికి వంశానికి పేరు ప్రఖ్యాతలు లభిస్తాయని అన్నారు. డబ్బు సంపాదించడం గొప్ప విషయం కాదని ఆ డబ్బులు సన్మార్గంలో వినియోగించడమే గొప్ప విషయమని అన్నారు. ప్రతి ఒక్కరు తమకు ఉన్న దాంట్లో ఎంతో కొంత పేదల కోసం సమాజం కోసం ఉపయోగిస్తే ఆ పుణ్యం ఎంతో లభిస్తుందని అన్నారు. కళాశాల భవన నిర్మాణం కోసం దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయమని డాక్టర్ రంజిత, గిరి దంపతుల సామాజిక సేవా విధానాన్ని ఎమ్మెల్యే శంకర్ అభినందించారు. డాక్టర్ రంజిత గిరి మాట్లాడుతూ.. ప్రభుత్వ కళాశాల భవనానికి సొంతంగా ముందడుగు వేసి సమాజ నిర్మాణానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే శంకర్ తమకు దగ్గర బంధువు అని ఆయన చేస్తున్న ఈ మహా యజ్ఞం ఎంతో గొప్పదని అందులో తమ వంతు చిరు సాయం చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నేతలు అగనూరు విశ్వం, చెన్నయ్య, చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ ప్రకాష్ గౌడ్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# జానమ్మ చెరువును మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు చేస్తాం

-గత పాలకుల వైఫల్యంతోనే అభివృద్ధికి నోచుకోని జానమ్మ చెరువు

-ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యం

-తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్ నగర్, నవంబర్ 18(నీలగిరి ఎక్స్‌ప్రెస్) :

షాద్ నగర్ పట్టణ నడిబొడ్డులో ఉన్న జానమ్మ చెరువును సుందరీ కరణ చేసి మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వివరించారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని పదో వార్డులో ఉన్న జానమ్మ చెరువు సుందరీకరణ కోసం శంకుస్థాపన చేశారు. సుమారు రెండు కోట్ల నిధులతో జానుముచెరువును సుందరీ కరణ చేయడంతో పాటు చెరువులో పర్యటించే విధంగా బోటు సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఉదయం, సాయంత్రం సమయాల్లో ప్రజలు ఆహ్లాదంగా పర్యటించే విధంగా జానమ్మ చెరువును సుందరీ కరణ చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా పీర్ల బావిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు వివరించారు. ఈ అభివృద్ధి పనుల్లో రెండు కోట్ల కంటే ఎక్కువ నిధులు అవసరమైతే నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.



**కళాశాల భవన నిర్మాణానికి 5 లక్షల విరాళం**

షాద్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి ఆద్య డెంటల్ ఆసుపత్రి యజమాన్యం డాక్టర్ రజిత గిరి దంపతులు అయిదు లక్షల చెక్కును విరాళంగా స్థానిక శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ కు అందజేశారు. కళాశాల భవన నిర్మాణ అభివృద్ధి పనుల్లో దాతలు ముందుకు వచ్చి విరాళాలు ఇవ్వడం ఎంతో సంతోషించదగ్గ విషయమని పేర్కొన్నారు. విరాళాలు ఇచ్చే దాతల పేర్లు కళాశాల భవనంలో స్థిరసాయిగా నిలిచే విధంగా ఏర్పాట్లు చేయనున్నట్లు వివరించారు. విరాళం అందజేసిన ఆసుపత్రి యజమాన్యాన్ని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, కమిషనర్ వెంకన్న, కౌన్సిలర్ శ్రావణి, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, పట్టణ అధ్యక్షులు కొంకల చెన్నయ్య, కాంగ్రెస్ నేతలు మహమ్మద్ ఇబ్రహీం, బాబర్ ఖాన్, జమ్రుద్ ఖాన్, బస్వం అప్ప, లింగారెడ్డి గూడా అశోక్, సీతారాములు ఉన్నారు.

## ఎకో తేజస్ శ్రీ లక్ష్మి ఈవీ హబ్, ఈ - ఎలక్ట్రిక్ బైక్ షోరూం ను ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్ నగర్ 18, నవంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

షాద్ నగర్ పట్టణం లోని ఎస్సార్ పెట్రోల్ బంక్ ఎదురుగా శ్రీ ఎకో తేజస్ శ్రీ లక్ష్మి ఇవీ హబ్ ఈ - ఎలక్ట్రిక్ బైక్ షోరూం ను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, టౌన్ అధ్యక్షులు కొంకళ్ళ చెన్నయ్య, బాసవేశ్వర్, బాబర్ ఖాన్, కృష్ణ రెడ్డి, గంధం సురేష్, రాము ,నాగిళ్ళ గోపాల్ గుప్త, నాగిల్ల కుమార్ నీల రవీందర్,మాజీ కౌన్సిలర్ మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు..

## కడ్తాల్ టోల్ ప్లాజా వద్ద రోడ్డు ప్రమాదం ఇద్దరు యువకుల దుర్మరణం



కడ్తాల్ నవంబర్ 18,(నీలగిరి ఎక్స్‌ప్రెస్)

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం చెందారు. సోమవారం రాత్రి 1:00, గంటకు హైదరాబాద్ - శ్రీశైలం జాతీయ రహదారి కడ్తాల్ టోల్ ప్లాజా సమీపంలో కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన ఇద్దరు యువకులు సిద్ధిగారి మహేష్, 24 సంవత్సరాలు, తుప్పరి రాజు, 24 సంవత్సరాలు, వృత్తి ప్రయివేటు జాబ్, ఇద్దరు వ్యక్తులు మోటార్ సైకిల్ పై ఫంక్షన్ నిమిత్తం ఆమంగల్ వెళ్లి తిరుగు ప్రయాణంలో వస్తుండగా టోల్ ప్లాజా సమీపంలో ఆగివున్న లారీని బైక్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ పై ఉన్న రాజు, మహేష్ అక్కడిక్కడే మృతి చెందారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను శవ పంచనామా నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వారి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఇన్స్పెక్టర్ శివప్రసాద్ తెలిపారు.

# దానగుణంలో తనకు తానే సాటి.... మరెవ్వరూ లేరు పోటీ

-నాగర్ కుంట నవీన్ రెడ్డి విరాళాలలో మరొక మైలురాయి

-భవానీ మాత దేవాలయ పునర్నిర్మాణానికి 4,44,444/- విరాళం

-సంతోషం వ్యక్తం చేసిన 14వ వార్డు కాలనీ వాసులు

-అమ్మవారి దయ నవీన్ రెడ్డి పై ఎల్లప్పుడూ ఉండి ఉన్నత పదవుల్లో వెళ్లాలని కాలనీవాసులు ఆకాంక్ష

షాద్ నగర్ 18, నవంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

మతం లేదు కులం లేదు ప్రాంతం లేదు వర్గం లేదు, రాజకీయం అసలే లేదు ఎవరు ఏది అడిగినా కాదనడు, లేదు పొమ్మనడు, అతడే మన ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నగర్ కుంట నవీన్ రెడ్డి. భగవంతునిపై భక్తీ, స్వార్థ రాజకీయాలంటే విరక్తి, తన మన భేదం లేకుండా ప్రజలంటే ప్రేమ కలిగిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి షాద్నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో భవాని మాత అమ్మవారి దేవాలయ పునర్ నిర్మాణానికి తనవంతుగా 4,44,444/- రూపాయల విరాళాన్ని ప్రకటించారు. అంతేకాకుండా నిర్మాణ సమయంలో కానీ, నిర్మాణ అనంతరము జరిగే పూజా కార్యక్రమాల్లో కానీ ఎప్పుడూ ఏ సహాయం అవసరం ఉన్న తాను ముందు ఉంటానని వార్డు ప్రజలకు తెలిపారు. భారీ విరాళాన్ని ప్రకటించిన నాగర్ కుంట నవీన్ రెడ్డికి 14వ వార్డు ప్రజలు సంతోషం వ్యక్తపరుస్తూ, ధన్యవాదాలు తెలియజేస్తూ, ఆయన కుటుంబం ఏడేడు తరాలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వెలుగొందుతూ, మరిన్ని కార్యక్రమాల్లో ఆయన పాలుపంచుకుని, మహారాజు లాంటి కీర్తి ప్రఖ్యాతులను పొందాలని వార్డు సభ్యులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తో పాటు, షాద్నగర్ పట్టణ మున్సిపల్ చైర్మన్ కొందుటి నరేందర్, వార్డ్ కౌన్సిలర్ బచ్చలి నరసింహ, బీఆర్ఎస్ నాయకుడు యాదగిరి, మంగ కృష్ణ , సాధిక్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



వెల్దండ, నవంబర్ 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

వెల్దండ మండల పరిధిలోని చెరుకూరు , పెద్దాపూర్ గ్రామంలో జరిగిన విహా వేడుకల్లో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెటింగ్ డైరెక్టర్ సూరమళ్ళ సుభాష్ సతీష్, చలి చీమల, మాజీ ఎంపీటీసీ భీమయ్యగౌడ్, మాజీ ఉపసర్పంచ్ నరసింహ, శ్రీనివాస్, మైసయ్య, లాలయ్య, అలీ, రాజు, రామరాజు, గొడుగు యాదయ్య, రమేష్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని ఇద్దరు మృతి

ఆమనగల్లు, నవంబర్ 18(నీలగిరి ఎక్స్‌ప్రెస్)

ఆమనగల్లు మండలం చింతలపల్లి గ్రామ సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని ఇద్దరు వ్యక్తుల దుర్మరణం పాలైన సంఘటన చోటుచేసుకుంది స్థానికుల వివరాల ప్రకారం ఆమనగల్లు మండలం మంగళపల్లి చెన్నకేశవ కాలనీకి చెందిన వరికుప్పల యాదగిరి (45) మర్ల యాదయ్య (42) ఆమనగల్ నుండి షాద్నగర్ వెళ్లే రహదారి పై ముక్నాపూర్ సమీపంలోని ఫంక్షన్ హాల్ లో బంధువుల వేడుకకు హాజరు కావడానికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా చింతలపల్లి సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాలను పోస్ట్ మార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నామని ఆమనగల్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు.



## వేద పాఠశాల అభివృద్ధికి నా వంతు పూర్తి సహకారం

-షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్



ఫరూఖ్ నగర్ 18, నవంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
రంగా రెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం కిషన్ నగర్ గ్రామ శివారులో కాశి వేద పాఠశాలలో కాశీ జగద్గురు చంద్రశేఖర శివచార్య స్వామిని కలసి ఆశీస్సులు తీసుకున్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్. ఒక సంవత్సరం పాటు 50 సోమవారం లో కాశీ విశ్వనాథ దేవాలయంలో అర్చన కొరకు ప్రతి సోమవారం 2500 రూపాయలు చొప్పున 1,25,000 రూపాయలు కాశీ జగద్గురువులకు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశాల విశ్వం దంపతులు, వేద పాఠశాల అభివృద్ధి కమిటీ అగ్గనూర్ బసవేశ్వర్, భువనేశ్వర్ కాశీనాద్, వేద పాఠశాల అర్చకులు సంగయ్య స్వామి, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, మాజీ ఎంపీటీసీ కట్ట వెంకటేష్ గౌడ్, అగ్గనూర్ నందు, ఆకుల వీరేశం, తుపాకుల శేఖర్, మాణిక్యం, తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్‌లో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం




ఆమనగల్, నవంబర్ 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
కల్వకుర్తి నియోజకవర్గం ప్రజల కోసం ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభం కానుంది. ఈ శిబిరం నవంబర్ 19 మంగళవారం నుండి 27 బుధవారం వరకు, ప్రతి రోజు ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు. ఆమనగల్ లోని శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్ లో జరగనుంది. ప్రముఖ కంటి వైద్య నిపుణులు శంకర నెత్రాలయ వారిచే ఈ శిబిరం నిర్వహించబడుతుంది. కంటి పరీక్షలతో పాటు, కంటి శుక్లాల సర్జరీ చేయబడును ఆధార్ కార్డు జిరాక్స్ తప్పనిసరి కల్వకుర్తి నియోజకవర్గం ప్రజలు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని టాస్క్ సివోవో , ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కోరారు.

## కల్వకుర్తిలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సుడిగాలి పర్యటన



కల్వకుర్తి, నవంబర్ 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
కల్వకుర్తి పట్టణ పరిధిలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి రోడ్డు పన్నులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా, వెల్దండ మండలంలోని ఎమ్మార్పీడీ కార్యాలయంలో కోడి పిల్లలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కల్వకుర్తి మండలంలోని మాచర్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్లను అందించారు మరియు మాచర్ల, సంజపూర్ గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఇక, కడ్తాల ప్రాంతానికి చెందిన ఇద్దరు యువకులు టోల్ గేట్ దగ్గర రోడ్డు ప్రమాదంలో చనిపోయినట్లు తెలిసిన ఎమ్మెల్యే, ఆ విషయం తెలుసుకొని, మాడుగుల మండల పరిధిలోని నాగిళ్ల గ్రామంలో బావ మరియు బామ్మర్దులు ఘర్షణ పడి చనిపోయిన విషయం తెలుసుకొని, వారి మృతదేహాలను కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజు గోపురం నిర్మాణం భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్ నగర్,నవంబర్ 18(నీలగిరి ఎక్స్‌ప్రెస్) షాద్ నగర్ పట్టణంలో శివ మారుతి గీత అయ్యప్ప దేవాలయం రాజ గోపుర నిర్మాణనికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, భూమి పూజ చేశారు.దేవాలయ అభివృద్ధి తన వంతు సాయంగా 1లక్ష 11వేలు రూపాయలు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కి సన్మానం చేశారు.

# రైతులకు మద్దతు ధర ఇచ్చేందుకే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

-కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా



కడ్తాల్ నవంబర్ 18,(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
రైతన్నలకు మద్దతు ధర ఇచ్చేందుకే రాష్ట్ర ప్రభుత్వం సింగల్ విండోల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తాలు అన్నారు. సోమవారం ఆమనగల్ ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో కడ్తాల్ మండల కేంద్రంలో సింగల్ విండో సబ్ సెంటర్ ఆవరణలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, రైతులు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో దిగుబడిని విక్రయించి మద్దతు ధర పొందాలని ఆయన సూచించారు. వరి ధాన్యం క్వింటాలుకు మద్దతు ధర రూ, 2330, కాగా రెండో రకానికి రూ. 2300లుగా ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. సన్న రకం వరి దాన్యం క్వింటాలుకు రైతులకు ప్రోత్సాహకంగా రూ. 500 బోనస్ ఇవ్వనుందని ఇప్పటికీ రైతుల ఖాతాలో బోనస్ జమ అవుతుందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. రైతులకు మద్దతు ధర కల్పనకే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వెళ్లి అమ్ముకోవచ్చని సూచించారు. డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏడిఓ, ఏవో శ్రీలత, సింగల్ విండో వైస్ చైర్మన్ దో నాదుల సత్యం, టీ పీసీసీ సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యట నరసింహ, డిసిసి అధికార ప్రతినిధి గుడురు శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు జోగు వీరయ్య, వెంకటయ్య, సేవ్య నాయక్, చేగురి వెంకటేష్, మాజీ సర్పంచ్ గుడురు లక్ష్మీనరసింహారెడ్డిని, శంకర్, వేణుగోపాల్, శేఖర్ గౌడ్, నరసింహ గౌడ్, చంద్రయ్య, గూడూరు భాస్కర్ రెడ్డి, లయక్ అలీ, జహంగీర్ అలీ, లక్పతి నాయక్, సుమన్ నాయక్, బిక్ష పతి, శంకర్, సత్యం, మలె మల్లేష్ గౌడ్, సత్యం, రామచంద్రయ్య, రామచందర్, రాములు, చేగూరి.రాములు, క్యామ రాజేష్, మహేష్, సి ఈ ఓ దేవేందర్, ఏవో రమేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మైసిగండి మైసమ్మ దేవాలయంలో ఘనంగా శతచండి హోమం

కడ్తాల్, నవంబర్ 28,(నీలగిరి ఎక్స్‌ప్రెస్):
మైసిగండి మైసమ్మ తల్లి బ్రహ్మోత్సవాలు అంగరంగా వైభవంగా కొనసాగుతున్నాయి. ప్రతి ఏటా కార్తీక మాసంలో నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా సోమవారం అమ్మ వారిని ఉదయం సుప్రభాత సేవలతో మేల్కొల్పి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛరణల నడుమ విశేష పూజలు, అమ్మవారికి బోనాలు, బండ్లు తిప్పుట, శతచండీ హోమం కార్యక్రమాన్ని నియమ నిష్టలతో, భక్తి శ్రద్ధలతో గావించారు. శతచండీ హోమం కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని చండీ హోమంలో పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఆలయాన్ని కొబ్బరి, మామిడాకులు, వివిధ రకాల పూలు, విద్యుద్దీపాలతో శోభయ మానంగా



శంతచండీ హోమం, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు

అమ్మవారిని అలకరించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకుం టున్నారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ శిరోలి వంతునాయక్, ఈఓ స్నేహ లత, తహసీల్దార్ జ్యోతి, టీ పీసీసీ సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, పద్మశ్రీ, ట్రస్ట్ సభ్యులు రామావత్ భాస్కర్, అరుణ్, యాట నరసింహ, ఆలయ ఉప ప్రధాన అర్చకులు మాదరం యాదగిరి, ఆనంద్, భాను ప్రకాష్, అమూల్యపాటి, సిబ్బంది చంద్రయ్య, రాములు, కృష్ణ, శ్రీనివాస్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పది వేల రూపాయల ఆర్థిక సాయం

-పదిహేను వేలు ఆర్థిక సహాయం చేసిన ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



కడ్తాల్ నవంబర్ 18,(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
కడ్తాల్ మండల సమీపంలో ఉన్న టోల్ ప్లాజా దగ్గర ఆగి ఉన్న లారీని ఢీకొని తుప్పరి రాజు, సిద్ధిగారి మహేష్ అనే ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. సోమవారం రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్, రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి కలిసి బాధిత కుటుంబాలను పరామర్శించారు. అనంతరం వారి మృతదేహాలకు పూలమాలేసి నివాళులర్పించారు. అనంతరం రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఒక్కో కుటుంబానికి ఐదు రూపాయల చొప్పున పది వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. గోలి శ్రీనివాస్ రెడ్డి తన అభిమాని తుప్పరి రాజు కుటుంబానికి పది వేలు, మహేష్ కుటుంబానికి ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు శ్రీనివాస్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్ నాయకులు అంజి మహేష్ శ్రీకాంత్ వెంకటేష్ కృష్ణ శివ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎర్రోళ్ల రాఘవేందర్

కడ్తాల్, నవంబర్ 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
కడ్తాల్ పట్టణ కేంద్రంలో నిన్న రాత్రి హైద్రాబాద్–శ్రీశైలం హైవే టోల్ గేట్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కడ్తాల్ గ్రామానికి చెందిన తుప్పరి రాజు, సిద్ధిగారి మహేశ్ అనే ఇద్దరు యువకులు మరణించారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు మరియు జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్ గారు, మృతుల కుటుంబాలను పరామర్శించి, పూలమాలతో ఘన నివాళి అర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ, వారి కుటుంబాన్ని



అన్ని వేళల ఆదుకుంటామని, ఎల్లప్పుడూ వారికి అందుబాటులో ఉంటామని తెలియజేశారు. ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు వారికి అందించేందుకు అధికారులతో మాట్లాడి, ఒక్కొక్కరికి మూడు వేల చొప్పున మొత్తం ఆరు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుగంటి కృష్ణ, అబ్బు రమేష్, కడ్తాల్ మండల అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షులు సిద్ధిగారి దాసు, తెలంగాణ యువజన సంఘాల ఐక్య వేదిక సభ్యులు కావలి కుమార్, కాలే అంజి, పోతగళ్ల మురళి, కంబాల ప్రశాంత్, సిద్ధిగారి రాఘవేందర్, కేశని శ్రీరాములు, కేశని శ్రీకాంత్, నిరంజన్, మహేందర్, సిద్ధిగారి శివ, ఎర్రోళ్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ లో బీసీ పొలిటికల్ జేఏసీ సమావేశం

మహబూబ్ నగర్, నవంబర్ 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
నాగర్ కర్నూల్ జిల్లా బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా అధ్యక్షుడు ధన్నోజు అరవింద్ చారి, ఉమ్మడి పాలమూరు రాష్ట్ర బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్, మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో కలిసి అడ్వాన్స్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా, రాష్ట్రంలో నెలకొని ఉన్న బీసీ సమస్యలపై సుదీర్ఘ మంతనాలు జరిపారు. ముఖ్యంగా, బీసీ జనాభా ప్రతిపాదికంగా ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. గత పది సంవత్సరాలుగా బీసీ కులవృత్తుల వారికి వివక్ష చూపుతూ పోయిన ప్రస్తుత ప్రభుత్వంలోనైనా, ప్రభుత్వానికి గీతం పాడి వ్యక్తిగత కార్పొరేషన్లు వృత్తుల వారిగా రుణాలు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేపట్టడం ఆదర్శ దాయకమని, దీనివలన బీసీ కులాలు స్థితిగతులపై పూర్తిగా వివరించే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. బీసీ కులాల ప్రకారం అనేక సంక్షేమ పథకాలు చేపట్టి వారి ఆదరణ పెంపొందించుకోవాలని కోరారు. మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని కోరుకుంటున్నామని, బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే చెల్లించి, స్కాలర్షిప్లు సంవత్సరాలుగా పెండింగ్లో ఉంచకుండా ఏ సంవత్సరం ఆ సంవత్సరం విడుదల చేయాలని చెప్పారు. ఈ సందర్భంగా రాచాల యుగంధర్ గౌడ్‌కు వినతిపత్రం అందజేస్తూ, రాష్ట్ర ప్రభుత్వంపై డిమాండ్లు అమలు చేయాలని ఒత్తిడి తేవాలని వివరించారు.




# అన్నం పరబ్రహ్మ స్వరూపం

**-అయ్యప్ప స్వాముల అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి శ్రీకారం..**

షాద్ నగర్,నవంబర్ 18(నీలగిరి ఎక్స్‌ప్రెస్) :
ప్రత్యేక అత్యంత వైభవంగా నిర్వహించే అయ్యప్ప స్వాముల కు అన్నప్రసాద వితరణ కార్యక్రమం షాద్ నగర్ పట్టణంలోని శ్రీ శివ మారుతి గీతా అయ్యప్ప మందిరంలో సోమవారం ప్రారంభమైంది. గురు స్వామి శ్రీ శ్రీ శ్రీ సతీష్ గిరీషన్ నాయర్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని దాత వీరన్నపేట వాస్తవ్యులు గిరమోని జ్యోతి సుదర్శన్ నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమాలు జరిగాయి. తొలిరోజు అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భారీ ఎత్తున అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ శివ మారుతి గీత అయ్యప్ప మందిరం కమిటీ అధ్యక్షుడు లష్కర్ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి రెటికల్ నందీశ్వర్, కోశాధికారి దాస కృష్ణయ్య, ఆకుల వీరేశం స్వామి, జైహింద్ రెడ్డి స్వామి, శివకుమార్ స్వామి, కోటిలింగం స్వామి, వెంకటేష్ యాదవ్ స్వామి, ఆర్ ఎన్ రాజు స్వామి, గణేష్ స్వామి, సురేష్ స్వామి తదితర అయ్యప్ప భక్తులు, స్వాములు పాల్గొన్నారు.





# బైరామల్ గూడ పాత గ్రామంలో ఎల్.బి.నగర్ శాసనసభ్యులు సుధీర్ రెడ్డి పర్యటన.

ఎల్.బి.నగర్, నవంబర్,18(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
చంపాపేట డివిజన్ పరిధిలోని బైరామల్ గూడ పాత గ్రామంలో నూతన డ్రైన్స్ నిర్మాణ పనుల నేపథ్యంలో అట్టి ప్రదేశం నందు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి స్థానిక నాయకులు మరియు బస్తివాసులచే కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా బస్తీవాసులు మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా నేపథ్యంలో ఇక్కడ ప్రస్తుతం మళ్ళీ 8 ఇంచుల డ్రైన్స్ నిర్మాణం చేపట్టడం జరుగుతుంది.గతంలో కూడా ఇక్కడ 8 ఇంచుల డ్రైన్స్ నిర్మాణం చేపట్టడం జరిగింది.కావున అట్టి డ్రైన్స్ స్థానంలో 12 ఇంచులా డ్రైన్స్ నిర్మాణం చేపట్టాలని కోరారు.వెంటనే స్పందించిన సుధీర్ రెడ్డి అక్కడ నుంచి అధికారులకు ఫోన్ చేసి డ్రైన్స్ సైజ్ పెంచాలని ఆదేశించారు.వారు కూడా ఒప్పుకోవడం జరిగింది.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు.అట్టి పనుల నేపథ్యంలో ప్రజలు కూడా అధికారులకు తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ నాయకులు గజ్జల మధుసూదన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు రాజిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు రోజారెడ్డి, చీర శ్రీనివాస్, బొంబాయి, ఉమ మహేశ్వర్, రాజు,కల్పన, అనసూయ, సతిరెడ్డి,జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ శ్రీ శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు





.ఇబ్రహీంపట్నం ,నవంబర్ 18 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )
ఆరుట్ల బుగ్గ రామలింగేశ్వర ఆలయం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ని మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో ఉన్న ఆలయం. నిరంతరం పారే సెలయేటి చెంతన లింగేశ్వరుడు స్వయంభువుగా కొలువైన... శ్రీ శ్రీ శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ని ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి తనయుడు , కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి, స్నేహ రెడ్డి శ్రీ శ్రీ శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఇబ్రాహీంపట్నం, మంచాల, యాచారం మండలలా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న మహబూబ్ నగర్ పోలీసులు



మహబూబ్ నగర్, నవంబర్ 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జరిగిన గ్రూప్ –3 పరీక్ష సందర్భంగా అనేక అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి చేరుకునేందుకు పరిగెత్తుకుంటూ వచ్చారు. పరీక్షా కేంద్రానికి కొద్ది దూరంలో ఉన్న ఎన్టీఆర్ డిగ్రీ కాలేజీ వద్ద, ఓ మహిళ అభ్యర్థి కిందపడిపోవడాన్ని గమనించిన స్పెషల్ బ్రాంచ్ ఏఎస్ఐ వెంకట్ రాములు ఆమెను కాపాడి, పరీక్ష కేంద్రంలోకి పంపించారు. అదేవిధంగా, కానిస్టేబుల్ యాదయ్య, సమయం మించిపోతున్న కారణంగా మరో మహిళ అభ్యర్థిని తన బైక్ పై పరీక్షా కేంద్రానికి తీసుకువచ్చారు. ఈ సంఘటనలో కానిస్టేబుల్ యాదయ్య తన మానవత్వాన్ని చాటుకున్నారు, పరీక్షా కేంద్రం వద్ద ఉన్నవారందరూ ఆయనను అభినందించారు.

# నీటి లాగానే స్వచమైనా గాలి కూడా అమ్మకం మొదలు గాలిని కూడా అమ్మేస్తున్నారు!




నీలగిరి ఎక్స్‌ప్రెస్ స్పెషల్ డెస్క్
మనం ఇప్పటికే నీటిని కొనుక్కుని తాగుతున్నాం.కాలుష్య స్థాయులు చూస్తుంటే మున్ముందు గాలిని కూడా కొనుక్కోక తప్పేలా లేదు. దీన్ని అంచనా వేసిన కమ్యూనికా అనే సంస్థ గాలిని అమ్మేస్తోంది.ఇటలీలోని లేక్ కోమో సరస్సును ఆనుకుని ఉండే గ్రామంలో స్వచ్ఛమైన గాలిని తమ సీక్రెట్ ఫార్ములా ఎయిర్తో కలిపి 400 మి.లీ టిన్లలో రూ.907కి విక్రయిస్తోంది. ఆ గాలి పీల్చినవారి మనసు తేలికవుతుందని ఆ సంస్థ చెబుతోంది.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ పంచాయితీ రాజ్ ఏఈ పాండురంగారావు



జోగులాంబ గద్వాల జిల్లా, నవంబర్ 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ఎర్రవల్లి మండల పరిధిలోని రాజశ్రీ గార్లపాడు గ్రామంలో మైనారిటీ షాదిఖానా భవన నిర్మాణ పనులకు బిల్లులు చేయడానికి ఓ వ్యక్తి నుండి 50,000 రూపాయల లంచం తీసుకుంటూ, ఎర్రవల్లి చౌరస్తాలో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఇటిక్యాల మండల పంచాయితీ రాజ్ ఏఈ పాండురంగారావు, లంచం తీసుకుంటున్న సమయంలో ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు.

# షాద్ నగర్‌లో మంగళవారం విద్యుత్ అంతరాయం

షాద్ నగర్ 18, నవంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
షాద్ నగర్ సబ్‌స్టేషన్ పరిధిలో మంగళవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. 11 కేవీ రైల్వే లైన్ మరియు షాద్ నగర్ లైన్ పరిధిలో చెట్ల తొలగింపు పనులు జరుగుతుండటంతో ఈ అంతరాయం ఏర్పడుతుంది.

విద్యుత్ సరఫరా నిలిచే ప్రాంతాలు:
మెయిన్ రోడ్,ఇంద్ర నగర్ కాలనీ,గాంధీ నగర్ కాలనీ,పద్మావతి కాలనీ,ఆశ కాలనీ,పోలీస్ స్టేషన్ పరిసరాలు,కేశంపేట రోడ్,టీచర్స్ కాలనీ,విజయ నగర్ కాలనీ,భగత్ సింగ్ కాలనీ,రతన్ కాలనీ,రైల్వే స్టేషను రోడ్ పరిసరాలు.విద్యుత్ వినియోగదారులు ఈ అంశాన్ని గమనించి తగిన ఏర్పాట్లు చేసుకోవాలని షాద్ నగర్ టౌన్ ఏఈ వినోద్ విజ్ఞప్తి చేశారు.

## ధాన్యం తూకాల్లో తేడా ఉంటే కఠిన చర్యలు

-వనపర్తి జిల్లా తూనికలు కొలతల శాఖ అధికారి సత్యనారాయణ




వనపర్తి నవంబర్ 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు తూకంలో అవకతవకలకు పాల్పడిన, డిపార్ట్మెంట్ వారిచే ముద్ర వేసిన ధర్మకాంటాలను వాడకపోయినా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని వనపర్తి జిల్లా తూనికలు కొలతల శాఖ అధికారి సత్యనారాయణ హెచ్చరించారు. సోమవారం మదనాపురం మండల పరిధిలోని నెలివిడి, గోపన్పేట్ PACS కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం తూకంలో ఒక కేజీ తేడా రావడంతో నిర్వాహకులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తూకంలో తేడా ఉన్నట్లు గుర్తిస్తే రైతులు వెంటనే సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు రైతులను మోసం చేయొద్దని సూచించారు.

## జఫ్ఫా టీ ప్రారంభించిన బ్రహ్మీ.. జేమ్స్‌బాండ్ రేంజ్‌లో ఎంట్రీ




కర్నూల్ 18, నవంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్) టాలీవుడ్ సీనియర్ హాస్యనటుడు, పద్మశ్రీ బ్రహ్మానందం కర్నూలు సిటీలో సందడి చేశారు. పట్టణంలో వినూత్నంగా ఏర్పాటు చేసిన ఓ టీ దుకాణాన్ని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ. వెంకటేష్?తో కలిసి బ్రహ్మానందం ప్రారంభించారు. తమ అభిమాన నటుడిని చూసేందుకు అభిమానులు ఎద్ద సంఖ్యలో తరలివచ్చారు. పూజా కార్యక్రమాల అనంతరం బ్రహ్మానందం అక్కడి నుంచి వెళ్లిపోయారు. జఫ్ఫా పేరుతో ఈ టీ దుకాణం ప్రారంభించడం విశేషం. అయితే, హాస్యబ్రహ్మ జేమ్స్ బాండ్ రేంజ్‌లో ఎంట్రీ ఇచ్చి అభిమానులు సర్‌ప్రైజ్ చేశారు. తమ అభిమాన నటుడ్ని చూడగానే వాళ్లు కేరింతలు, కేకలుతో రచ్చ రచ్చ చేశారు.

## నాగర్ కర్నూల్ ప్రజావాణిలో 9 ఫిర్యాదులు



నాగర్ కర్నూల్ 18, నవంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్) జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 9 ఫిర్యాదులు వచ్చాయని నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గ్రెక్వాడ్ వైబవ్ రంగనాథ్ తెలిపారు. ఎస్పీ స్వయంగా ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకొని, ఆయా స్టేషన్ల అధికారులను ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 5 భూ సంబంధిత ఫిర్యాదులు,3 తగు న్యాయం కోసం, ఒక భార్యాభర్తల మధ్య వివాదానికి సంబంధించిన ఫిర్యాదు అందినట్టు తెలిపారు. ఈ ఫిర్యాదులను అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, ఫిర్యాదు దారులకు న్యాయం జరిగేలా చూడటానికి కట్టుబడి ఉన్నామని ఎస్పీ అన్నారు. ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.

## నేడు విద్యుత్ సరఫరా కు అంతరాయం



యాచారం నవంబర్ 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) యాచారం మండలం పరిధిలో కొత్తపల్లి 11 కేవీ , మొండిగౌరెల్లి 11 కేవీ, విద్యుత్ సరఫరా కు నేడు మంగళవారం అంతరాయం ఉంటుంది అని విద్యుత్ అధికారులు తెలిపారు. విద్యుత్ తిగలకు తగిలే చెట్ల కొమ్మలు తొలిగింపు విద్యుత్ మరమ్మతుల నేపథ్యంలో కొత్తపల్లి , కొత్తపల్లి తండా .. మొండిగౌరెల్లి , మొండిగౌరెల్లి వ్యవసాయ క్షేత్రంల్లో ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4:30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తునట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. విద్యుత్ అధికారులకు ప్రజలు సహకరించాలని కోరారు.

# పాలమూరు బిడ్డ అని చెప్పుకుంటూ పాలమూరు అభివృద్ధిని పడుకోబెట్టాడు

-తట్టెడు మట్టి తీయకుండా తాతకు దగ్గు నేర్పే సీఎం
-మాజీమంత్రి సింగిరెడ్డి రంజన్ రెడ్డి



వనపర్తి నవంబర్ 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): పాలమూరు బిడ్డ అని చెప్పుకుంటూ పాలమూరుకు పారే నీటిని సీఎం రేవంత్ రెడ్డి అడ్డుకున్నాడని తట్టెడు మట్టి తీయడం చేతకాదు తాతకు దగ్గు నేర్పే తట్టు మాట్లాడుతాడు మన సీఎం అని ఘాటైన మాటలతో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సోమవారం నిర్వహించిన పత్రిక సమావేశంలోఅన్నారు. లగచర్ల భూసేకరణ, నీటి తరలింపు, సీఎం వరంగల్ పర్యటన,తెలంగాణ లో పండుతున్న పంటల పై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటనల పై మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సీఎం పాలమూరు బిడ్డను అని చెప్పుకుంటూ ప్రాజెక్ట్ ను పదకొండు నెలలు పడుకోబెట్టిండు... కొడంగల్ ఫార్మా సిటీ కి బీమా నుండి ఏడు టీఎంసీ నీళ్లను తరలించడానికి ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసింది.. పాలమూరు ప్రజల నోట్లో మట్టి కొట్టినట్లే అవుతుంది.. దేవరకద్ర, మక్తల్, వనపర్తి, కొల్లాపూర్ ప్రాంతాలకు ఇది గొడ్డలి పెట్టు... బి ఆర్ ఎస్ ప్రభుత్వం ముచ్చర్ల దగ్గర ఫార్మా సిటీ కోసం పద్నాలుగు వేల ఎకరాలు సేకరించింది.. ఈ ఫార్మా సిటీ కి గోదావరి నీళ్లను తరలించాలని ప్రతిపాదించాము. ఇది పక్కన పెట్టి కొడంగల్ లో వద్దన్న చోట ఫార్మా సిటీ పెడతాం అంటున్నారు.. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం..మూర?పు చర్య.. రైతులను బెదిరించి, భయపెట్టి, బలవంతంగా భూ సేకరణ చేస్తుంది.. మళ్ళీ ఫార్మా సిటీ కోసం ఉన్న కొద్ది కృష్ణ నీళ్లను వాడుకోవాలని చూస్తుంది.. పాలమూరు బిడ్డగా చెప్పుకునే రేవంత్ కొత్తగా అదనంగా నీళ్లు ఇచ్చే పని చేయకుండా...ఉన్న నీళ్లకు గండి కొడుతున్నారు. దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. పాలమూరు రైతుల ప్రయోజనాలు దీర్ఘాలికంగా దెబ్బ తింటాయి. ఏడాది కాలంగా ఒక్క టీఎంసీ ఇచ్చే పనులు చేపట్టలేదు.. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ పూర్తి చేసి ఉంటే ఈ ఏడాది ఒక అరవై శాతం నీళ్లు ఇచ్చే అవకాశం ఉంటుండే... తట్టేడు మట్టి తీయలేదు.. ఒక్క రూపాయి ఖర్చు పెట్టలేదు... కాళేశ్వరం నీళ్ళే రాలేదు అని ఎగతాళి చేసుకుంటూ... అబాండాలు వేసుకుంటూ కాలయాపన చేస్తున్నారు.. కాళేశ్వరం నీళ్లు లేకపోతే హల్దీవాగు, రిజర్వాయిర్ లకు నీళ్లు ఎట్లా వచ్చాయి.. కాళేశ్వరం నీళ్లతో పండించిన రైతులకు తెలియదా? తెలంగాణ లో వ్యవసాయ ఉత్పత్తులు దేశంలో లో నెంబర్ కి ఎలా వచ్చాయి...? పెండింగ్ ప్రాజెక్ట్ లు నిర్ధిష్ట కాలపరిమితి పెట్టుకుని బి ఆర్ ఎస్ ప్రభుత్వం పూర్తి చేసింది. వాటితో పాటు పాలమూరు రంగారెడ్డి లాటి కొత్త ప్రాజెక్ట్ లను ప్రభుత్వం చేపట్టి 90 శాతం పూర్తి చేసింది.. భారీ వాగుల మీద 1000 పైగా చెక్ డ్యామ్ లు నిర్మించాము.. ఎండాకాలం లో కూడా చెక్ డ్యామ్ లు అలుగు పారుతున్నాయి. ప్రవాహం ద్వారా వచ్చే నీటిని నిల్వ చేసే పని చేయలేదు.. సమైక్య పాలనలో చెరువులు, కుంటలను ఎట్లా విధ్వంసం చేసారో పుస్తకాలు రాసారు.. తెలంగాణ అందుకే బోర్ల మీద ఆధార పడే వ్యవస్థ వచ్చింది... బి ఆర్ ఎస్ ప్రభుత్వం చెరువులు, కుంటలు మిషన్ కాకతీయ ద్వారా బాగు చేసాం.. కాళేశ్వరం, సీతరామ, పాలమూరు రంగారెడ్డి తో పాటు అనేక చిన్న తరహా ప్రాజెక్ట్ లు చేపట్టాము. ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ అగ్రగామి పంటలు పండుతున్నాయి అని చెప్తుంది. మీ వల్ల... మీ పని తీరు వల్ల పెరిగాయా? గత ప్రభుత్వం పదేళ్ళ చర్యలతోనే ఇవాళ తెలంగాణ లో పెద్ద ఎత్తున పంటలు పండుతున్నాయి. నీటి పారుదల వ్యవస్థ కెసిఆర్ బలోపేతం చేశారు. వరంగల్ రైతు డిక్లరేషన్ లో ప్రకటించిన ఏ ఒక్క అంశం కాంగ్రెస్ పార్టీ చేయలేదు.. రైతు డిక్లరేషన్ ప్రకటించిన వరంగల్ కి రేపు ముఖ్యమంత్రి పోతున్నాడు.. రుణమాఫీ సగానికంటే తక్కువ చేసింది... 36 వేల కోట్లకు గాను... 17 వేల కోట్లు చేసింది.. లెక్కలే చెప్తున్నాయ్.. రైతు భరోసా లేదు.. కెసిఆర్ ఇచ్చిన రైతు బంధు కూడా లేదు... రుణమాఫీ పై ఓట్లు, తిట్లు, భూతులు, శాపనార్థాలు అయిపోయాయి... కౌలు రైతులకు పన్నెండు వేలు లేదు.. కాళోజి కాలక్షేత్రం ప్రారంభోత్సవం కి సీఎం రేవంత్ పోతున్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వం కి నైతికత ఉందా? కాళోజి పేరు ఎత్తే అర్హత కాంగ్రెస్ పార్టీ కి లేదు.. జీవితకాలం కాంగ్రెస్ పార్టీ మీద పోరాటం చేసి స్ఫూర్తి నింపిన మహనీయులు కాళోజి... వరంగల్ నుండే రైతుల తిరుగుబాటు ప్రారంభం అవుతుంది.. అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వం పై అసంతృప్తి గా ఉన్నారు...

## మహిళల హక్కుల పై ప్రతి ఒక్కరు పోరాడాలి...

-మహిళ సాధికారత కేంద్రం జనరల్ స్పెషలిస్ట్ శ్రీవాణి, సలోమి




వనపర్తి నవంబర్ 18(నీలగిరి ఎక్స్‌ప్రెస్): మహిళల హక్కులపై ప్రతి ఒక్కరు పోరాడాలని మహిళలకు ఎలాంటి అన్యాయం జరిగిన మహిళ సాధికారత కేంద్రం అండగా ఉంటుందని మహిళ సాధికారత కేంద్రం జనరల్ స్పెషలిస్ట్ శ్రీవాణి అన్నారు.సోమవారం పెబ్బేరు మున్సిపాలిటీలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పెబ్బేరు పట్టణ కేంద్రంలో మహిళ సాధికారత కేంద్రం,సభ్యులు మహిళా సంఘాల సభ్యులతో సంయుక్తంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సఖి కేంద్రం సేవలు, మహిళ సాధికారత, మహిళ చట్టాలు గృహ హింస చట్టం, పని చేసే చోట లైంగిక వేదింపులు చట్టం, బాల్య వివాహాలు, పలు పథకాల గురించి కార్యక్రమంలో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మహిళ సాధికారత కేంద్రం జనరల్ స్పెషలిస్ట్ శ్రీవాణి మాట్లాడుతూ బాల్య వివాహాలు అరికట్టాల్సిన బాధ్యత మహిళా సంఘాల సభ్యులకు మరియు అందరికీ బాధ్యత ఉందని అన్నారు.బాల్య వివాహాలతో ఎన్నో దుష్పరిణామాలు సంభవిస్తాయని చెప్పారు. చిన్నతనంలో గర్భం దాల్చడం వల్ల ఒక్కోసారి తల్లి ప్రాణాలకు ముప్పుగా మారుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మహిళ సాధికారత కేంద్రం సభ్యులు సలోమి,రాధా,మహిళా సంఘం నాయకురాలు అక్కల జ్యోతి,బ్యాంకు మేనేజర్ శ్రావణ్,ఫీల్డ్ ఆఫీసర్ నోవా తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వెనుకబడిన తరగతుల డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ భూసాని వెంకటేశ్వరరావు కు వినతి పత్రం



వనపర్తి నవంబర్ 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): వనపర్తి జిల్లా సగర సంగం నాయకులు కుల సర్వే ఫార్మేట్లో సగర కులాన్ని వృత్తి కులంగా చేర్చకపోవడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుల సర్వే లో ఆర్థికంగా చతికిలబడిన, రాజకీయంగా రాణించలేక వెనుకబాటుకు గురైన సగర సంగం కులాన్ని చేర్చకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు. కొన్ని కులాలకు మాత్రమే పెద్దపీట వేస్తూ అనేక రంగాలలో వెనకబడిన తమ సగర సంగం లాంటి కులాలను ఇంకా వెనక్కి నెట్టేలా ప్రభుత్వంలో కొనసాగుతున్న ఉన్నతాధికారులు కుట్రలు చేయడం శోచనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్రకుల సర్వే ఫార్మేట్ లో కొన్ని కులాలు మాత్రమే గుర్తించడం,అందులో తమ ఉప్పరి కులాన్ని మాత్రం చేర్చకపోవడం దురదృష్టకరమన్నారు. కులవృత్తి పైన ఆధారపడి 90 శాతం మంది ఉప్పరివాళ్లు జీవిస్తున్నారు ఈ ప్రభుత్వంలో కులవృత్తిగా గుర్తింపు పొంది ప్రభుత్వం ఫెడరేషన్ కొనసాగిస్తుంది. అయినా మా కులవృత్తిని సర్వే ఫార్మేట్లో చూపించకపోవడంతో మా కుల గుర్తింపు తక్కువ సంఖ్యలో చూపించే ప్రమాదంఉందన్నారు. సగరులను సమగ్ర సర్వేలో చేర్చాలని వెనకబడిన తరగతుల చైర్మన్ భూసని వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

-తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి



ఎక్స్‌ప్రెస్): నర్సంపేట ఆర్సీ నెక్కొండ వ్యవసాయ మార్కెట్ లో భాగ్య లక్ష్మి గ్రామక్య సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్,మార్కెట్ డైరెక్టర్ లు రావుల మహిపాల్ రెడ్డి, దొడ్డ విజయ్ తాల్లూరి నర్సింహా స్వామి,మార్కెట్ సెక్రటరీ కృష్ణ మీనన్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి,రామాలయం డైరెక్టర్ గుంటుపల్లి ప్రభాకర్ రావు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రావుల మధుకర్ రెడ్డి, రామరాపు రాము,ఈదునూరి ప్రభాకర్,వనం యాకంతం, మైనారిటీ కాంగ్రెస్ నాయకులు మహ్మద్ ఆఫ్జల్,తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కుటుంబం టూ వ్యవసాయ కమిషన్ సభ్యులు





-కరువు జిల్లాగా పేరు గాంచిన ఉమ్మడి పాలమూరు వ్యవసాయ జిల్లాగా మారుతుందా !
-తెలంగాణలో రైతాంగాన్ని బలపరచడానికి రాష్ట్ర ప్రభుత్వ వ్యూహం ఏమిటి !
-రాష్ట్రంలో వ్యవసాయానికి సాంకేతికతను అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమా !
-రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కేవీఎన్ రెడ్డి తో ప్రత్యేక ఇంటర్వ్యూ





కల్వకుర్తి నవంబర్ 18, (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ఉమ్మడి పాలమూరు అంటే కరువు జిల్లాగా పేరుంది. అలాంటి కరువు జిల్లాను వ్యవసాయానికి అడ్డాగా మారుస్తాను అని అంటున్నారు రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కేవీఎన్ రెడ్డి( కాయితి వెంకట నరసింహా రెడ్డి) ఉమ్మడి పాలమూరు జిల్లా కొండారెడ్డిపల్లి లో కాయితి రామ్ రెడ్డి భారతమ్మ దంపతులకు జన్మించిన అతను గొప్ప ఉద్యమకారుడు. విద్యార్థి దశలోని స్టూడెంట్ యూనియన్ అధ్యక్షునిగా ఎన్నికై రాజకీయాలపై ఉన్న ఆసక్తిని చాటారు. విద్యార్థి దశలోనే కాలేజీ భవన నిర్మాణం కోసం నాలుగు రోజులపాటు నిరాహార దీక్ష చేసి భవనాన్ని మంజూరు చేయించారు అంతేకాకుండా పాలమూరు జలసాధన సమితి ఆధ్వర్యంలో ఉద్యమానికి ఊపు తీసుకొచ్చి కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పరిపాలన అనుమతులు సాధించడంలో అత్యంత కీలక భూమిక పోషించారు కేవిఎన్ రెడ్డి. బిఆర్ఎస్ గాలి బలంగా వీస్తున్న సమయంలో వంగూర్ జెడ్పీటీసీగా విజయం సాధించి తన సత్తా చాటుతూ ఉమ్మడి జిల్లా దృష్టిని తనవైపు తిప్పుకున్నారు.

కల్వకుర్తి ప్రాంతానికి చెందిన ప్రముఖ నాయకుడు కేవిఎన్ రెడ్డి తన రాజకీయ ప్రయాణం, వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఆసక్తికర విషయాలను నీలగిరి ఎక్స్‌ప్రెస్ ప్రతినిధితో పంచుకున్నారు. ఆయనతో జరిగిన ప్రత్యేక ఇంటర్వ్యూలో కొన్ని ముఖ్యమైన అంశాలు:

**ప్రశ్న : మీ కుటుంబ నేపథ్యం ఏమిటి?**
**జవాబు** : మా కుటుంబం పూర్తిగా రైతు కుటుంబం. మా తాతలు వ్యవసాయంలో నిమగ్నమయ్యారు. మా నాన్న అడ్వకేట్ కాగా, చిన్నాన్న డాక్టర్. నాకు ఇద్దరు సోదరులు, ఒక చెల్లి ఉన్నారు. నా సోదరుడు న్యూ జెర్సీలో ఫార్మసిస్టుగా పనిచేస్తున్నారు. చెల్లి గృహిణి, ఆమె కూడా అక్కడే నివసిస్తోంది.

**ప్రశ్న : మీ జన్మస్థలం?**
**జవాబు** : ఉమ్మడి పాలమూరు జిల్లాలోని కొండారెడ్డిపల్లి నా జన్మస్థలం.

**ప్రశ్న : మీ విద్యాభ్యాసం ఎక్కడ జరిగింది?**
**జవాబు:** కల్వకుర్తిలో ప్రైమరీ స్కూల్‌లో మొదటి, రెండో తరగతులు చదివాను. మూడవ నుండి ఐదవ తరగతులు కొండారెడ్డిపల్లిలోని ప్రాథమిక పాఠశాలలో పూర్తి చేశాను. హైదరాబాదులోని మలక్‌పేట్ జూనియర్ కళాశాలలో ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ చదివాను. డిగ్రీ బీ.ఏ. ఏ. వీ కాలేజ్‌లో పూర్తి చేశాను. ఎల్ఎల్‌బీ మూడో సంవత్సరం పరీక్ష రాయలేకపోయాను. మహబూబ్‌నగర్ జిల్లాలో జల సాధన సమితి ఉద్యమం ఉధృతంగా సాగుతుండటంతో పరీక్ష రాయలేకపోయాను.

**ప్రశ్న : రాజకీయాల్లోకి ఎలా వచ్చారు? ఎవరిని ఆదర్శంగా తీసుకున్నారు?**
**జవాబు:** రాజీవ్ గాంధీ విధివిధానాలు నన్ను ఆకర్షించాయి. కోట్ల విజయభాస్కర్ రెడ్డి, చిన్నారెడ్డి, సంజీవయ్య, మరియు సంజీవరెడ్డి వంటి నాయకులను ఆదర్శంగా తీసుకున్నాను. 18 ఏళ్లకే ఉమ్మడి పాలమూరు జిల్లాలో కాంగ్రెస్ అనుబంధ సంస్థ ఎన్ఎస్‌యూఐకి జిల్లా అధ్యక్షుడిగా నియమితుడయ్యాను. 1985లో రాజకీయాల్లో ప్రవేశించాను. 1986 నుంచి 1991 వరకు ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడిగా పనిచేశాను. ఆ తర్వాత రాష్ట్ర ఎన్ఎస్‌యూఐ ఉపాధ్యక్షుడిగా 1991 వరకు పని చేశాను. 1997 వరకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేశాను. 1997-99 మధ్య పీసీసీ సభ్యుడిగా బాధ్యతలు నిర్వర్తించాను.

**ప్రశ్న: రాజకీయాల్లో మీ మొదటి పోరాటం?**
**జవాబు:** 1991లో డిగ్రీ కాలేజీకి పర్మినెంట్ బిల్డింగ్ అవసరమై నాలుగు రోజుల నిరాహార దీక్ష చేశాను. దీని ద్వారా ప్రభుత్వం రూ.10 లక్షల నిధులు మంజూరు చేసింది. అదే నా మొదటి పోరాటం.

**ప్రశ్న: ఉమ్మడి పాలమూరు జిల్లాలో మీకు ఉన్న గుర్తింపు గురించి చెప్పండి.**
**జవాబు:** ఇంటర్మీడియట్ రోజుల్లోనే ప్రజల సమస్యల కోసం పనిచేయడం ప్రారంభించాను. 1992లో జల సాధన సమితి ఉద్యమం ప్రారంభించి, నీటి సమస్యల పరిష్కారానికి పోరాటం చేశాను. నా కృషి వల్లే నెట్టెంపాడు, కల్వకుర్తి, బీమా ప్రాజెక్టుల ద్వారా ప్రజలకు జీవనాధారం ఏర్పడింది.

**ప్రశ్న: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాపై మీకున్న ప్రేమను వివరించండి.**
**జవాబు:** మేము పుట్టి పెరిగిన ప్రాంతంలో మంచినీరు కూడా సరిగా అందుబాటులో లేదు. ప్రజల సమస్యల కోసం ఎల్లప్పుడూ పోరాడాలని భావించాను. మా జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం నా జీవిత లక్ష్యం.

**ప్రశ్న: కె.వి.ఎన్. రెడ్డి అంటే బీదల ఆశాజ్యోతి అంటారు ఎందుకు?**
**జవాబు:** నేను ఎప్పుడూ బీదల పట్ల సానుకూలంగా ఉంటాను. వారి కోసం నిరంతరం కృషి చేస్తాను. ఈ కారణంగానే ప్రజలు నన్ను ఆశాజ్యోతి అని పిలుస్తారని అనుకుంటాను.

**ప్రశ్న: రైతుల అభివృద్ధి కోసం మీ ప్రణాళికలేమిటి?**
**జవాబు:** రైతులకు వ్యవసాయంలో సాంకేతికతను అందిస్తాము దిగుబడిని పెంచే మార్గాలను అన్వేషిస్తాము .కృష్ణా నది నీటిని పైకి తీసుకువచ్చి, సాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తాను. రైతాంగ సమస్యలన్నింటికి శాశ్వత పరిష్కారం చూపిస్తాం.

**ప్రశ్న: రాష్ట్ర కాంగ్రెస్ వ్యవసాయ కమిషన్ సభ్యుడిగా మీ నియామకం వెనుక కారణమేమిటి?**
**జవాబు:** వ్యవసాయ కుటుంబంలో పెరిగిన నాకు రైతుల సమస్యలు బాగా తెలుసు. నా సలహాలు, సూచనలు ప్రభుత్వానికి ఉపయోగపడతాయని భావించి నన్ను నియమించారని అనుకుంటాను. నా బాధ్యతను తూచా తప్పకుండా నెరవేర్చుతాను.

**ప్రశ్న : రాష్ట్రంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు తమ సమస్యలను పరిష్కరించాలి అని వారు చేస్తున్న ఆందోళన పై మీ స్పందన ఏమిటి**
**జవాబు** : వ్యవసాయ శాఖలో వ్యవసాయ విస్తీర్ణ అధికారుల ఆందోళన నా దృష్టికి వచ్చింది. వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులకు ,ఏఈఓ లకు అంతరం ఏర్పడిన మాట వాస్తవం. క్షేత్రస్థాయిలో ఏఈఓల సాధక - బాధకాలు మాకు తెలుసు. నేను ప్రత్యేక చొరవ తీసుకుని ప్రభుత్వంతో దీనిపై మాట్లాడి ఒక పరిష్కారం చూపిస్తాం. వివాదం తొందర్లోనే ముగిస్తుంది. ఏఈవోల సమస్యలు అన్ని పరిష్కరిస్తాం.

# క్రీడలతో మానసిక ఉల్లాసం



ఇబ్రహీంపట్నం , నవంబర్ 18 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్)
మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా తగ్గించి క్రికెట్, ఫుట్ బాల్, వాలీ బాల్ ఆడండి, శారీరక శ్రమ చేయండి. ఫిజికల్, మెంటల్ ఫిట్‌నెస్ కోసం క్రీడలు ఉపయోగపడతాయి. సోషల్ మీడియా తగ్గించి ఆటలు, చదువు మీద దృష్టి పెట్టండి అని యువతకు హరీశ్‌రావు సూచించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని %జీదీ% గ్రౌండ్ లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాధవరం నరసింహా రావు ఆధ్వర్యంలో నిర్వహించిన " తెలంగాణ అమర వీరుల స్మారక క్రికెట్ టోర్నమెంట్ (తెలంగాణ చాపియన్స్ ట్రోపి) విజేతలకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు , ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి , రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు , ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి , లతో కలసి భౌమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో %దీ=బా% రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ , హైదారాబాద్ క్రికెట్ అసోసియేషన్ చైర్మన్ జగన్ మోహన్ రావు , రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్లు ఎర్రోళ్ల శ్రీనివాస్ , విప్లవ్ కుమార్ , జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.

# కల్వకుర్తి నియోజకవర్గంలో వరస విషాదాలు



కల్వకుర్తి, నవంబర్ 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
కల్వకుర్తి నియోజకవర్గంలో 24 గంటల వ్యవధిలో జరిగిన హత్యలు, రోడ్డు ప్రమాదాలలో ఏడుగురు మృతి చెందారు.

**ఘటనలు:**
- తలకొండపల్లి మండలం వెల్జాల్‌లో చెరువులో పడి యువకుడు మృతి.
- మాడుగుల మండలం నాగిళ్ళలో రెండు హత్యలు, ఇద్దరి మృతి.
- కడ్తాల్ టోల్ ప్లాజా దగ్గర ఆగి ఉన్న లారీ ఢీకొని ఇద్దరు యువకుల దుర్మరణం.
- ఆమనగల్ మండలం చింతలపల్లిలో గుర్తు తెలియని వాహనం ఢీకొని ఇద్దరు మృతి.

ఈ విధంగా 24 గంటల్లోనే నాలుగు మండలాలలో వరుస ప్రమాదాలలో ఏడుగురు మృతి చెందిన ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది.

# కేరళలో అంబులెన్స్‌కు దారి ఇవ్వని కారుకు భారీ జరిమానా



కేరళ, నవంబర్ 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
కేరళ రాష్ట్రంలో ఇటీవల చోటు చేసుకున్న ఘటనలో, అంబులెన్స్‌కు దారి ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన కారు యజమానికి రూ. 2.5 లక్షల జరిమానా విధించారు. అంబులెన్స్ సిబ్బంది ఈ ఘటనను ఫోన్లో రికార్డు చేయడంతో, వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ కారణంగా పోలీసులు కారు యజమాని డ్రైవింగ్ లైసెన్సును క్యాన్సల్ చేశారు. ఈ సంఘటనపై పోలీసులు, "అంబులెన్స్‌కు దారి ఇవ్వడం అనేది ప్రతి ఒక్కరి బాధ్యత. అలా చేస్తే ప్రజల ప్రాణాలు కాపాడవచ్చు" అని ప్రజలకు గుణపాఠం ఇవ్వాలని ఆశించారు.

# లగచర్ల ఘటనపై సమగ్ర విచారణ చేయండి

-జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడిని కోరిన తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మెన్ లచ్చిరెడ్డి...






హైదరాబాద్, నవంబర్ 18, (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
వికారాబాద్ జిల్లా, దుద్యాల మండలం, లగచర్ల గ్రామంలో ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన అధికారులపై దాడి ఘటనపై సమగ్ర విచారణ చేయాలని తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మెన్ వి.లచ్చిరెడ్డి కోరారు. లగచర్ల గ్రామంలో దాడి ఘటన, తదుపరి పరిణామాలను తెలుసుకునేందుకు సోమవారం జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్ ను తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మెన్ లచ్చిరెడ్డి, మిగతా నాయకులు కలిసి పలు విషయాలను వివరించారు. లగచర్ల ఘటనలో దాడికి అసలు సూత్రధారులు వేరే ఉన్నారనే విషయాన్ని ఈ సందర్భంగా హుస్సేన్ నాయక్ దృష్టికి తీసుకెళ్లారు. కానీ ఈ విషయాన్ని అధికారులకు, రైతులకు మధ్య జరిగిన దాడిగా మార్చారని గుర్తు చేశారు.ప్రభుత్వాలు ఏవి ఉన్నా ప్రభుత్వ అధికారులు, ప్రజలు మాత్రమే శాశ్వతం అన్నారు. ప్రజలకు, అధికారులకు మధ్య ఏనాడూ కూడా ఘర్షణ వాతావరణం ఉండదన్నారు. అధికారులు సేవకులుగా పనిచేయడం వారి బాధ్యత అనే విషయాన్ని స్పష్టం చేశారు. ఈ ఘటనలో కొందరు గుండాలు రైతుల ముసుగులో ఉండి అధికారులపై గ్రామస్తులను ఒకవైపు ఉసిగొల్పడం, మరోవైపు దాడికి పాల్పడటం జరిగిందన్నారు. ఉద్యోగులపై ఏదో ప్రమాదవశాత్తు జరిగిన దాడి కాదన్నారు. ఇదంతా కూడా పక్కా ప్రణాళికతోనే చేశారని కమిషన్ దృష్టికి తీసుకొచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేలా సమగ్ర విచారణ చేయాలని కోరారు.కార్యక్రమంలో జేఏసీ నాయకులు డా.జి.నిర్మల, జీఎస్ కుమారస్వామి, ఎస్.రాములు, రమేష్ పాక,, దర్శన్ గౌడ్, ఫూల్ సింగ్ చౌహాన్, రాధ, తదితరులు పాల్గొన్నారు.



# మహాదేవ్ శాస్త్రీగా మోహన్‌బాబు

టాలీవుడ్ యాక్టర్ మంచు విష్ణు కాంపౌండ్ నుంచి వస్తోన్న చిత్రం కన్నప్ప. బాలీవుడ్ డైరెక్టర్ ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో కలెక్షన్ కింగ్ మోహన్ బాబు కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇప్పటికే సినిమాలోని పలు పాత్రలను పరిచయం చేసిన డైరెక్టర్ తాజాగా మోహన్ బాబు లుక్ షేర్ చేశాడు. ఇందులో మహదేవ్ శాస్త్రిగా కనిపించనున్నట్టు తెలియజేస్తూ ప్రీ లుక్ విడుదల చేశారు. ఫుల్ లుక్‌ను నవంబర్ 22న లాంచ్ చేయనున్నట్టు తెలియజేశారు. ఇందులో మోహన్ బాబు పాత్ర చాలా పవర్ ఫుల్‌గా ఉండబోతున్నట్టు ప్రీ లుక్ హింట్ ఇచ్చేస్తుంది. ఈ చిత్రంలో గ్లోబల్ స్టార్ ప్రభాస్, మోహన్ లాల్, నయనతార, మధుబాల, శరత్‌కుమార్, శివరాజ్‌కుమార్, ఐశ్వర్య కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే కన్నప్ప నుంచి లాంచ్ చేసిన టీజర్, పోస్టర్లు నెట్టింట చక్కర్లు కొడుతూ.. సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి. ఇక కన్నప్ప నుంచి తిన్నడు, ముండడు, చండుడు, మారెమ్మ, పిలక-గిలక పాత్రలకు సంబంధించిన పోస్టర్లు విడుదల చేయగా.. స్టిల్స్ ఆన్‌లైన్‌లో హల్ చల్ చేస్తున్నాయి. ఈ చిత్రంలో బాలీవుడ్ యాక్టర్ అక్షయ్‌కుమార్ శివుడిగా కనిపించబోతున్నాడు. మెలోడీ బ్రహ్మ మణిశర్మ, స్టీఫెన్ దేవసి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, బ్యానర్లపై సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ మూవీకి పరుచూరి గోపాలకృష్ణ, బుర్రా సాయిమాధవ్, తోట ప్రసాద్ స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. మంచు విష్ణు తొలి పాన్ ఇండియా సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.



# డూప్ లేకుండానే యాక్షన్ సీన్స్ చేస్తానంటోన్న తాప్సీ..

తాప్సీ పన్నూ. తెలుగు ప్రేక్షకులకు పరిచయం అవసరంలేని పేరు. ఝుమ్మంది నాదం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. తొలి చిత్రంతోనే సూపర్ హిట్ అందుకుంది ఈ అందాల ముద్దుగుమ్మ.ఆ తర్వాత టాలీవుడ్ లో వరుస ఆఫర్స్ అందుకుంటూ అతి తక్కువ సమయంలోనే స్టార్ డమ్ అందుకుంది. కానీ కొన్నాళ్లుగా బాలీవుడ్ ఇండస్ట్రీలో సెటిల్ అయ్యింది. ఇప్పుడు అక్కడే సినిమాలు చేస్తుంది.ప్రస్తుతం తాప్సీ కాంధారి చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఇందులో ఆమె ఎలాంటి డూప్ లేకుండా సొంతంగా యాక్షన్ సన్నివేశాల్లో పాల్గొన్నట్లు సమాచారం. కిడ్నాపైన తన కూతురిని కాపాడుకునేందుకు ఓ తల్లి చేసే పోరాటం ఆధారంగా ఈ సినిమాను రూపొందిస్తున్నారు. దీనిని దేవాశిశ్ మఖిజా తెరకెక్కిస్తుండగా.. కథా పిక్చర్స్ బ్యానర్ పై నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో తాప్సీ మొదటిసారి తల్లి పాత్రలో కనిపించనుంది. త్వరలోనే ఈ మూవీ విడుదల తేదీని ప్రకటించనున్నారు. ఇదిలా ఉంటే తాజాగా తాప్సీ ఫోటోస్ వైరలవుతున్నాయి

# ఆ సీక్వేల్‌కు నేను సూట్ కాదనిపించింది

## నయనతార




నయనతార నటించిన 'ముక్తిఅమ్మన్' ఎంతటి విజయం సాధించిందో తెలిసిందే! దర్శకుడిగా ఆర్జే బాలాజీకు మంచి గుర్తింపు దక్కింది. ఇప్పుడీ సినిమాకు సీక్వెల్‌గా 'ముక్తి అమ్మన్ 2' సిద్ధమవుతోన్న విషయం తెలిసిందే. సి.సుందర్ దర్శకుడు. అయితే ఈ సీక్వెల్‌కు ఆర్జే బాలాజీ దూరంగా ఉన్నారు. దీనిపై బాలాజీ స్పందించారు. సీక్వెల్‌పై తనకు ఏమాత్రం ఆసక్తి లేదని అన్నారు. "ముక్తి అమ్మన్' కథ నేనే రాశాను. నయనతారను కథానాయికగా తెరకెక్కించగా మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు సీక్వెల్ తెరకెక్కించడంపై నాకు పెద్దగా ఆసక్తి లేదు. కాకపోతే నయన్ దగ్గర ఒక ఐడియా ఉంది. దానికి నేను సెట్ కాననిపించింది. ఈ క్రమంలోనే ఆమె వేరే దర్శకుడితో వర్క్ చేస్తున్నారు. అంతేకానీ క్రియేటివ్ విషయంలో మా మధ్య ఎలాంటి విభేధాలు లేవు. నన్ను ఈ పరిశ్రమకు పరిచయం చేసింది సుందర్. ఇప్పుడు ఆయన నా సినిమా సీక్వెల్ కోసం వర్క్ చేస్తున్నారు. అందుకు ఆనందంగా ఉంది. ఏం జరిగినా అది అంతా నా మంచికే అనుకుంటున్నా. సూర్య చిత్రానికి దర్శకత్వం వహించే అవకాశం వచ్చింది. ఇది నా అదృష్టం" అని అన్నారు. నయన్-ధనుష్ వివాదంపై స్పందించమని ఓ రిపోర్టర్ కోరగా "ఆ వివాదాన్ని నెటిజన్లు వినోదంగా చూస్తున్నారు. నయనతార చేసిన వ్యాఖ్యలపై ధనుష్ ఏమీ స్పందించలేదు. అలాంటప్పుడు నేను ఎలా కామెంట్ చేస్తాను. అది పూర్తిగా వాళ్ల వ్యక్తిగత విషయం. కాబట్టి వాళ్లనే పరిష్కరించుకోనిద్దాం" అని బదులిచ్చారు. ఆర్జే బాలాజీ కోలీవుడ్‌లో తెరకెక్కిన ఎన్నో చిత్రాల్లో హాస్య నటుడిగా కనిపించారు. 'స్పైడర్'తో తెలుగువారికి చేరువయ్యారు. 'ముక్తి అమ్మన్'తో మెగా ఫోన్ పట్టారు. తొలి ప్రయత్నంలోనే దర్శకుడిగా హిట్ అందుకున్నారు.ఈ చిత్రం తెలుగులో 'అమ్మోరు తల్లి'గా విడుదలైంది. ఆ తర్వాత 'వీట్ల విశేషం' అంటూ సత్యరాజ్‌తో ఓ మూవీ తీసి విజయాన్ని అందుకున్నారు. ప్రస్తుతం ఆయన సూర్య 45 కోసం వర్క్ చేస్తున్నారు. త్వరలో చిత్రీకరణ మొదలవుతుంది.




# తేజ సజ్జా మిరాయిలో బాహుబలి యాక్టర్..

హనుమాన్ ఫేం తేజసజ్జా హీరోగా నటిస్తున్న పాన్ ఇండియా అడ్వెంచరస్ మూవీ మిరాయి . కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో ఢిల్లీ సుందరి రితికా నాయక్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. మంచు మనోజ్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. కాగా ఈ ప్రాజెక్టులో మరో టాలెంటెడ్ యాక్టర్ భాగం కాబోతున్నాడట.తాజా టాక్ ప్రకారం మిరాయిలో బాహుబలి యాక్టర్ రానా దగ్గుబాటి కీలక పాత్రలో నటిస్తున్నాడన్న వార్త బయటకు వచ్చింది. త్వరలోనే రానాకు సంబంధించిన సన్నివేశాలను షూట్ చేయబోతున్నారని ఇన్ సైడ్ టాక్. రానా ఎంట్రీపై మేకర్స్ అధికారిక ప్రకటన కూడా చేయనున్నారని తెలుస్తోంది. ఇదే నిజమైతే మరి కార్తీక్ దండు భళ్లాల దేవుడిని ఎలా చూపించబోతున్నాడన్నది సర్వత్రా ఆసక్తికరంగా మారింది. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ స్పెషల్ సాంగ్‌లో మెరువనుందని తెలిసిందే. ఇప్పటికే రిలీజ్ చేసిన మంచు మనోజ్ మిరాయి లుక్ సినిమాపై హైప్ పెంచుతోంది. ఈ మూవీని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ తెరకెక్కిస్తున్నారు. గౌరా హరి సంగీతం అందిస్తున్న ఈ మూవీ 2025 ఏప్రిల్ 18న 2డీ, 3డీ వెర్షన్లలో ప్రపంచవ్యాప్తంగా వివిధ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. మేకర్స్ ఇప్పటికే లాంచ్ చేసిన మిరాయి టైటిల్ గ్లింప్స్ వీడియోకు మంచి స్పందన వస్తోంది.



# ఎట్టకేలకు ఎమర్జెన్సీ విడుదల ఖరారు

బాలీవుడ్ క్వీన్, మండి ఎంపీ కంగనా రనౌత్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ఎమర్జెన్సీ'. 1975-77 నాటి ఎమర్జెన్సీ పరిస్థితుల నేపథ్యంలో తెరకెక్కించిన ఈ సినిమాలో కంగనా రనౌత్.. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పాత్రను పోషించింది. ఆమె దర్శకురాలు కూడా. ఎప్పుడో విడుదల కావాల్సిన ఈ చిత్రం.. పలు వివాదాల కారణంగా వాయిదా పడుతూ వస్తోంది. అయితే, ఎట్టకేలకు తాజాగా ఈ చిత్రం విడుదలకు సిద్ధమైంది. ఈ మేరకు ఈ సినిమా రిలీజ్ డేట్‌ను తాజాగా చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. వచ్చే ఏడాది జనవరి 17న 'ఎమర్జెన్సీ' చిత్రం ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు వెల్లడించింది. ఈ విషయాన్ని కంగనా రనౌత్ స్వయంగా ఎక్స్ వేదికగా ప్రకటించారు. 'భారత దేశంలో శక్తిమంతమైన మహిళ చరిత్ర, దేశ విధిని మార్చిన క్షణాలు వచ్చే ఏడాది జనవరి 17న మీ ముందుకు రాబోతున్నాయి' అంటూ పేర్కొన్నారు.